స్టూడెంట్

చంద్రం..

స్టూడెంట్

కర్త:

శ్రీ [illegible] చంద్రశేఖరరావు, బి. ఏ., [illegible] [illegible],
అన్నామలై యూనివర్సిటీ,
అన్నామలైనగర్.

పబ్లిషర్:
యస్. అప్పలస్వామి,
బుక్సెల్లర్సు: రాజమండ్రి.

[సర్వస్వామ్య సంకలితము]

1944.

కథావస్తువు :—1933 సం॥రంలో లక్షా ఇరవై వేల "నోబుల్ ప్రయిజు" బహుమతి బడసిన ప్రపంచవిఖ్యాతపురుషుడు—రష్యా వాస్తవ్యుడు—అగు మహాశయుడు 'ఈ వాన్ బునిన్' వ్రాసిన 'The Gentle Breathing' లోనిది.

ఉ ద్దే శ ం.

కామం : స్వార్థభూయిష్టం.

ప్రేమ : స్వార్థరహితం.

కాముకుడు—తాను కామించిన స్త్రీ జీవితాన్ని బలిగొంటాడు. సర్వస్వాన్ని ఆహుతిచేసుకుంటాడు......ఆమె నతని చేతిలో కీలుబొమ్మక్రింద ఆడిస్తాడు.

ప్రేమమూర్తి—తాను ప్రేమించిన స్త్రీకి తన జీవితాన్ని బలిచేస్తాడు. సర్వస్వం ఆమె పాదాలకు ఆహుతిచేస్తాడు. ఆమె శరీరసౌందర్యాన్నిగాక, హృదయసౌందర్యాన్ని కాంక్షిస్తాడు. ఆమె ఆనందాన్నే అభిలషిస్తాడు.

కాముకప్రపంచంలో—చీకటులు ; నల్లత్రాచులు ; ముండ్లపొదలు ; ఇనుపసంకెళ్ళు ; గుసగుసలాడతాయి.

ప్రేమజగతిలో—వెన్నెలలు ; పూలదండలు ; తేనెచినుకులు ; చల్లగాలులు గుసగుసలాడతాయి.

ఆ రెండింటికీ నిరంతరం వైరం జరుగుతుంటూనే ఉంటుంది జగతిలో దానిని చిత్రించటమే నా ఉద్దేశం. తెలిసిందాండి !

మీ చ ం ద్ర ం.

అ ం కి త ము.

స్వదేశాభిమాని—శాంతమూర్తి అయిన మా గురువుగారు

శ్రీ టి. రామకృష్ణమూర్తి బి.ఏ., బి.ఇడి., గారికి

భక్తితో—చంద్రం.

1

అతి నిశాప్రశాంత సమయం ; శరత్పూర్ణిమ.

చలువ వెన్నెల—చల్లగాలి—కలువ పూలు—వలపు గీతి—అక్కడ పరిస్థితులివి.

పాలమీగడలవంటి పండువెన్నెల—

పండువెన్నెలలో అతిప్రశాంతమైన "సమాధి"

సమాధిముందు చలువ వసనాల ధరించిన నవయౌవన విలాసిని.

ఆ సమాధి ఎవరిది ?

ఆమె యెవరు ?

ఆ సమాధి ఆమెదే—

ఆమె భగ్నహృదయ—

అదేమిటి ?

సమాధి ఆమెదైతే—ఆమె సమాధిముందెలా కూర్చుంటుంది ?

కూర్చుంటయేకాదు—కన్నీరుకూడా విడుస్తోంది.

అంతేకాదు—పాటలుకూడా పాడుతోంది.

ఆమె పేరు నీరద.

సమాధిపైనకూడా 'నా ప్రణయిని నీరద' అనే చెక్కబడిఉంది

అటువంటప్పుడు ఆ సమాధి ఆమెది కాదని ఎలాగంటం ?

'నే నీ సమాధిలో శాంతిగా నిదరపోతున్నాను. సమాధి యెదుట ఆవేదనతో హతమైపోతున్నాను...సమాధిలో ఉన్న నాపై చలువ కణములు చందమామ జల్లుతూఉన్నాడు. కాలం తన రెక్కలతో చల్లగాలి విసురుతూవుంది....కాని నా సమాధియెదుట కూర్చుని విడిచే వేడికన్నీటితో నా కపోలాలు, కందిపోతూఉన్నాయి. నా హృ

దయాధారం భరించలేక విడిచే నిట్టూర్పులకు నా పెదిమలు స్పందించి పోతున్నాయి.

బ్రతికుండగా-అందులోను ఎదుటఉంటే- 'ఆహా! ప్రియురాలా నిన్ను విడిచి ఒకక్షణం ఉండలేను. నా హృదయం నీది. నా ప్రాణం నీది... నువ్వు నా జీవితానివే నీవు... నీవు లేని ఈ ప్రపంచం నాకొక శ్మశానం .. ఆ అరుణారుణసంధ్యాకాంతులలో [illegible] కలిసిపోయాయి ..' అంటూ అమృతంవలికేటట్లు పలుకుతారు. వలపు [illegible] కురిపిస్తారు... [illegible] పాటలు పాడుతారు .. ఇలా ఎన్నాళ్ళు [illegible] ఎంతకాలం?

మేమీ ప్రపంచంమీద బ్రతికున్నంత కాలమే మా శరీరలావణ్యానికి దాస్యంచేశారో... ఆ మా శరీరాలు [illegible] లో శాంతిగా నిదరపోతూఉంటే, మా వంక కన్నెత్తిచూడరు. [illegible] నిరక్ష్యముందే పదిమందిముందూ ప్రమాణంచేసి [illegible] యిమూడుతారు పూర్వపారమే పోతుతారు. [illegible] కాశవిధుల్లో [illegible] సానుభూతి [illegible] పరిహారించచేస్తారు. . ఆమెకూడా [illegible] మొందుతే... ఎందరో ఇలా హృదయంలేని మగపశువులకు, బలిఅయ్యే స్త్రీ జన్మ కంటే నిరర్థకజన్మ మరొకటి ఉంటుందనుకోను .. నా ఆశపూలు వాడిపోతుంటే——

కాని-నా అదృష్టవశాత్తు నా సారథిమాత్రం సన్నలా అన్యాయం చేయలేదు. నే నెప్పుడైతే చనిపోయానని తెలిసిందో, వెంటనే నా ఫోటో పత్రికపేపరుకూ పంపించాడు. నా పేర (Nirada's Recreation club) నీరద రిక్రియేషన్ క్లబ్బు అని స్థాపనచేశాడు. అంతే కాకుండా చలువరాతి మేడలాగ- నాకే సమాధి కట్టించాడు. ప్రతిరోజూ సాయంసంధ్యల్లోవచ్చి 'ప్రేమపూజ' చేస్తాడు. కన్నీరు కారుస్తాడు.

స్టూడెంట్

ఆహా! ఎంత అదృష్టం చేసుకుంటే సారధివంటి ప్రియుని పొందు తాను... ఇంతకూ ఏ పూలతోమా ఇలా ఫలించింది." అంటూ సీనగ తన సమాధిముందు కూర్చుని కన్నీరు కారుస్తూఉంది. ఆ చల్లని వెన్నెల ఆమె కన్నీటితో కలసి, గోరువెచ్చగా అయిపోయింది. ఆమె నిట్టూర్పులబరువు, గాలి తన రెక్కల మీద మోయలేకపోయింది. చేతిలోని సన్నజాజులు [illegible]పోయాయి.

ఆమెది చితికిపోయిన [illegible]. [illegible] సుద్దగట్టి [illegible] [illegible]. ఆమె [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]!

ఆమె కన్నీటి [illegible] [illegible] [illegible] [illegible]. ప్రియుని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

వారిరువురు [illegible], [illegible]లు...

[illegible] గడిచింది.

ఆమె-ఆమె [illegible] [illegible] [illegible] [illegible] [illegible]ంది.

[illegible] ఆమె [illegible] సబబా?

[illegible] ఆమె [illegible]---

[illegible] సమాధియెదట ఆమె ప్రార్థించటం ఏమిటి?

[illegible] మతుందా? లేదా [illegible] [illegible] [illegible] [illegible] ప్రశ్నించవచ్చు. [illegible] [illegible] [illegible] [illegible]...

"ఆమె ఎవరు?

ఆ సమాధిలో ఎలాగుంది?"

[illegible] ప్రశ్న [illegible] [illegible] [illegible]

యెవరో ఆ విషయాలేమిటో సవిస్తరంగా చెబుతా—ఖంగారుపడకుండా వినండి. ప్రారంభించనా కథ !...ఊ...!

*　　　*　　　*

అది స్త్రీల ‘ హాస్టలు ’ (Girls Hostel)

‘ పచ్చతోరణం—నిత్యకళ్యాణం ’ అనిఎప్పుడూ పకపక నవ్వుల తోటి పండువెన్నెలలో ప్రకృతిలా—ఆకర్షణీయంగా ఉంటుంది...

దానిలోవుండే బాలిక లెటువంటివారో తెలుసా ?

నవ్యకళాభిమానులు

నవయావ్వన విలాసినులు

నవనాగర పోషణులు

స్వతంత్రాభిమానులు

స్వేచ్ఛావిహారులు—ఇంకా...ఇంకా...

అబ్బా ! అటువంటివారి జీవితమే జీవితము...వారి హృదయ పాత్రిలలో, ప్రణయామృతరసం, ఎప్పుడూ చల చలా మరుగుతూనే ఉంటుంది. వారు కన్నెత్తి చూస్తేనే చాలు—కరిగిపోయారన్నమాటే మన మగవారంతా వారు పన్నెత్తి పలికితేచాలు—పట్టపగ్గాలుంటాయా మనవారికి వారి చూపులు—ఏం చూపులోగాని—ఎంత రాతి హృదయాన్నైనా చీల్చివేస్తాయి.

వారి నల్లకడ్లలో ఏ విషజ్వాలలు మరుగుతూ ఉంటాయో గాని...రామ...రామ...వాళ్ళు కన్ను లెలాత్రిప్పితే—ప్రపంచంఅంతా అలాగే తిరిగిపోతుంది...వారి కన్నుమూస్తే ప్రపంచంఅంతా చీకటి మయం అయిపోతుందేమో ! అదే నా భయం.

చంద్రికా సికతాతలాలు
వికసిత నవమల్లికానికుంజాలు
ఉద్యానవన విహారాలు
గానసభల వినోదాలు

ఒక టేమిటి? వారి ప్రపంచమే ఆనందప్రపంచం. వారే ఆనంద జీవులు. వారి హృదయాలు—అనురాగపూరితాలు. వారి పలుకులు—అమృతపు చినుకులు...వారి కన్నులు—వెన్నెల తిన్నెలు...వారిచూపులు—పూలతూపులు. వారి నడక—లేడినడక...

అటువంటి కన్నెపిల్లలు సాయంసంధ్యారుణకాంతులలో—పూల పొదమాటునుంచి—నడుస్తూఉంటే, కలియుగవైకుంఠం అంతా కన్నులకు కట్టినట్లుంటుం దా కళాశాలలో.

అటు గుంపులు గుంపులుగా పదునెనిమిదేండ్ల పడుచుపిల్లలు.

ఇటు గుంపులు గుంపులుగా కోడెత్రాచులవంటి పడుచు కుఱ్ఱాళ్ళు.

వా రిరువురకుమధ్య పూలపొదలు.
ఆ పొదమాటునుంచి వారు
ఈ పొదమాటునుంచి వీరు
ఒకరి నొకరు క్రీగంట చూచుకుంటారు.
అబ్బా! ఆ చూపులో ఎంత తీపిఉంది? చెప్పలేం!
చూచుకుంటూ రాతి ప్రతిమల్లా ఊరుకుంటారా?
పక్కుమనినవ్వుకుంటారు—నవ్వులో ముత్యాలు జల్లుకుంటారు.
అబ్బా! ఆ నవ్వులలో—ఏ పువ్వులు వికసించారో! వర్ణించలేం!

త్రిజగతీ సౌందర్యమూర్తి కిరీట కోటీర రత్నప్రభలన్నీ ఆ చిరునవ్వు కాంతలకే—చిన్నబోతాయి—సిగ్గుపడతాయి.

కారణం?

ఆ నవ్వులలోని పన్నీటిచిన్నెలు నీ పరిసరాలలో ఎక్కడున్నాయి? పోలికల కందని పులకింత-వారి కన్నుసన్నల చిన్ని వెన్నెల నవ్వు పువ్వుల, నవలావణ్య విలాసలాస్యం...

ఆహా! వారిదెంత చక్కని ప్రవృత్తి

వారి జీవితాలు-మధురస్వప్నాలు

వారి హృదయాలు-బంగారపు పంటచేనులు

వారి భావాలు-అనాఘ్రాత పుష్పాలు

వారి ఆశయాలు-అమృత వాహినులు.

అట్టి విద్యార్థి విద్యార్థినులు—ఈ కాలేజి ప్రపంచంలో ఎల్లంగా తప్పకనూ!

ఆడవారి కన్నులలో మెరిసే మెరుపు——సారథి

మగవారి కన్నులలో మెరిసే మెరుపు——నీరద

సారథి సౌందర్యానికి ముగ్ధులయ్యే ముగ్ధులు పెక్కురు

నీరద లావణ్యానికి దాస్యంచేసే యువకులు పెక్కురు

అయినా——

సారథి నీరదుల కలయిక, సృష్టికి ఒక అపూర్వశోభ నిస్తుంది.

వారిరువురిదీ-ఒకే స్కూలు-ఒకే క్లాసు.

వారి హృదయాలు-వారి భావాలు-వారి ఆశయాలూ ఒక్కటే.

ఏ సాయంకాలమో వారిరువురూ కలసి హాయిగా మాట్లాడుకుంటూ ఉన్నారంటే-పాముల 'బుసబుస'ల్లాగ-ఆడవారి 'గుసగుసలు' మగవారి 'రుసరుసలు'-బయలుదేరతాయి.

వారికి 'శోభ'

వీరికి 'క్షోభ'

అయినా ఆ 'శోభ'లో ఎంత ఆతృతా ఉందో-ఈ 'క్షోభ'లోనూ అంత ఆతృతా ఉంది... చీకటి లేకపోతే వెన్నెల శోభేముంది?

ఆమె శరీరం—ఒక నవ్యకళాప్రపంచం.

ఆమె హృదయం—నందనోద్యానవనం.

సారధి—తోటమాలి.

ఆమె హృదయోద్యానవనంలో 'భావ' వల్లరులను—అనురాగామృతంతో పెంచుకుంటాడు. 'వలపు' పూలను పూయిస్తాడు. ఆ పూల పరిమళానికి పరవశుడౌతాడు. సంధ్యారుణ కిరణవికసితములైన నవ్యమందార మంజరులతో—ప్రణయదేవత పాదాలను ఆరాధనచేస్తాడు ఆ ఆరాధనలోనే ఆనందసామ్రాజ్యాలను నిర్మించుకుంటాడు. వానిని తానే పరిపాలించుకుంటాడు.

అది అతని ఆశయం.

అందులో తప్పేముంది?

అతడొకరోజు సాయంకాలం కళాశాల ఉద్యానవనంలో నీరదతోటి మాట్లాడుతున్నాడు. ఆరుగంటలుకొట్టారు. హాస్టలులో భోజనానికి గంటకొట్టారు. ఆమెవద్ద శలవు తీసుకొని సారధి తన హాస్టలుకు బయలుదేరాడు.

అతని ప్రాణమిత్రుడు 'రామం' అంతాచూస్తూ అతనికోరకు నిలబడ్డాడు.

అతని కన్నులలో ప్రళయమేఘాలు కదలిపోతూ ఉన్నాయి.

'సారధీ!'

'ఓహో! రామం! ఇక్కడ ఒంటరిగా నిలబడ్డావేం?

'నీ కోసమే'.

'తేంక్సు...పద పోదాం'

'సారధీ! నీ విక్కడకు ఎందుకువచ్చావో జ్ఞాపకంఉందా?'

'ఉండకపోవటానికి ఇప్పుడేం వచ్చింది?'

'ఎందుకొచ్చావో తెలుసా'

'తెలుసును'

'ఎందుకు...'

'నా జీవితాన్నంతా కళామయం చేయటానికి—అర్థమయిన దివ్యకాంతిని చూడటానికి'

'ఏమిటా కాంతి?'

'ఇంకా తెలియదా? ఈ కాలేజీఅంతా ఎవరినామం పారాయణచేస్తూఉంది'

'రామనామమో! కృష్ణనామమో! కాకపోతేనటరాజనామమో'

'నీ చూపు బండబారిపోయింది రామం! దానికి చురుకుదనం లేదు. నీబుద్ధి గడ్డకట్టుకుపోయింది. దానికి చలనశక్తిలేదు, చైతన్యంలేదు'

'ఏం?'

'నీవు వట్టి ఛాందసుడవు. లేకపోతే ఈ కాలంలో రామ కృష్ణా అంటూ ఉండేదెవరు? అందులో 'కాలేజీ స్టూడెంట్లు'

'ఎవరి నామం?'.

'మా నీరద నామం. నీరద లేకపోతే ఈ కళాశాలకు శోభ యేముంది? ఈ ఉద్యానవనంలో పూచినపూలన్నీ ఎవరిపాదాలక్రిందపడి పవిత్రమౌతాయి.'

'తలలో పెట్టుకొనేపూలు పాదాలక్రిందపడి పవిత్రమౌతాయా?'

'ప్రపంచానికి ప్రనవమంజరులు శిరోలంకృతాలు మా నీరద కవి పాదాలంకృతాలు. నిజానికి మా నీరద తలధరించటానికి ఈ ప్రపంచంలో ఏ పూవులున్నాయి'

'పోనీ కృష్ణుడు సత్యకు తీసుకొచ్చినట్లు ఏ విమానంమీదో స్వర్గానికిపోయి, నాలుగు పారుజాతపుచెట్లు తీసుకొచ్చి హాస్టలుముందు పాతేయరాదు.'

'పిచ్చివాడా! ఆ పూవులుకూడా ఈ భూమిమీద వికసించాయంటే వాడిపోతాయి...రాలిపోతాయి'

'అయితే'

'వాడిపోయి—రాలిపోయినవి పనికిరావు'

'వాడని వెలా?'

'లేవా! వలపుపూలు...అవే అలంకృతసౌగ్యములు'

'ఏడిసినట్లుంది నీ కవిత్వం నీపూను. కొంపతీసి మందూమాకూ ఏం పూయలేదుకదా చెప్పూ'

'ఆమె ఉచ్చరించే ప్రణయమంత్రాలకు నేను నాదబ్రహ్మను'

'నాదబ్రహ్మవా? పిశాచబ్రహ్మవా? సారధీ! ఒక్కమాట చెబుతా విను. నీ మతి మంటకలిసింది. నీ బుద్ధి బుగ్గిపాలయింది. ఇంకెందుకూ పనికిరావు'

'ధన్యుడను. ఎందుకూ పనికిరాకపోతే—నా నీరద పదసామ్రాజ్యాన్ని పరిపాలించటానికైనా పనికివస్తాను. ఆమె దివ్యపదచారణ చక్రవర్తిని'

'జయదేవుడిపిచ్చి నీకూ ఏమైనా పట్టిందా ఏమిటి?'

'జయదేవుడా! ఆయనపేరు స్మరించటానికైనా నీకు శక్తి ఉందా? శృంగారరస రాజ్యానికి పట్టభద్రుడుకదూ ఆయన...ఆయన మధుర గీతాలేకదూ. ప్రేమోపాసకులకు ప్రణయగీతాలు.'

'చాలు చాలులే. ఊరుకో...ఈ మధ్య బొగానే బయలుదేరారు—భావకవులంటూ—పదాడంబర కవులు. వారి కవిత్వంలో భావంతప్ప—మిగిలిన సరుకంతా ఉంటుంది.'

'అలాఅనకు'

'అలా అనుకపోవటం ఏమిటి? మాట్లాడితే—ప్రేయసి! ప్రేయసీ అంటూ బయలుదేరతారు.'

'అవును ప్రకృతి ఒకప్రేయసి—ప్రణయిని ఒక ప్రేయసి... తుదకు ముక్తికాంతకూడా ఒక ప్రేయసే.'

'సర్వం బ్రహ్మమయం అన్నట్లు 'సర్వం ప్రేయసీమయం' వీరికి...ప్రేమంటే తెలియనివారికి ఎంతమంది ప్రేయసులైనా ఉంటారు. వ్యభిచారం అంటే దోషంలేని వీరికేమిటి?'

'రామం! వారిని పొరబాటుగా అర్థంచేసుకున్నావు...వ్యభిచారం అంటే నీకసలు అర్థం తెలీదు...అనుక్షణం మన హృదయం వ్యభిచరిస్తూనే ఉంటుంది.'

'అదొకటా పైగానూ.'

'వ్యభిచరించటం అంటే ఏమిటి? నీ హృదయం మరొక వస్తువు చేతగాని, మరొకవ్యక్తిచేతగాని ఆకర్షింపబడటమే. 'అబ్బా! ఆ పూవు ఎంతబాగుంది? [illegible] చూచావంటే—నీ మనసు అక్కడ వరకు చరించింద [illegible]...దానినే వ్యభిచరించటం [illegible]ంటారు... అంటే బాగా చంచటం అన్నమాట.'

'అయితే మీ దోషం ఏమీ లేదంటావు?'

'దోషం ఏముందోయ్ రామం...'

'ఇంతకూ ఆమెను విడువలేవన్నమాట.'

'నా ప్రాణాలనైనా విడువగలనేమోగాని—ఆమెను నా హృదయమందిరంలో పూజచేయకుండా విడువలేను.'

'ఛదువు సంధ్యలకనివచ్చి—ఈ సరసల్లాపాలేమిటి?'

'సరస్వతీదేవి సాక్షాత్కారం కావాలిగాని—ఎంతచదివితే ఏం ప్రయోజన ముందోయ్... మేలెడు వట్టిగడ్డికంటే... అమృత బిందువులు రెండు చాలవూ'

'పోనీ ఆ సరస్వతీ సాక్షాత్కారంఅయినా పొందరాదూ?'

'లభించిందిగా'

'ఎప్పుడు?'

'ఇప్పుడే...'

'ఎవరుబాబు ఆ సరస్వతి.'

'మా నీరద...నా హృదయ కుసుమంతో, ఆ విద్యావిలసత్ సరస్వతిని ఉపాశించాను...ఆమె ప్రత్యక్షంఅయింది...ఆనందంతోటి హాస్టలుకు బయలుదేరాను.'

'సరస్వతి ఇక్కడ ప్రత్యక్షం అయింది—అక్కడ లక్ష్మి ప్రత్యక్షం అవుతుంది.'

'మా నీరద కృప.'

'అన్నావు మళ్ళాను? అబ్బే! ఇంక లాభంలేదు...మీ నాన్నగారికి ఉత్తరం వ్రాయాలి. 'భ్రష్టస్య కావాగతిః' అని...నీకేం మార్గం లేదు...అందుకనే ఆడవాళ్ళు చదువుతున్న బళ్ళో చదవకూడదంటారు, అనుభవజ్ఞులు.'

'రామం! నీకంటే ఛాందసుడుండడు. ప్రకృతిపరిణామం తెలీదు. పంచరహస్యాలను శోధించలేవు. వెనుక చూపేగాని, ముందు చూపు లేదు...ప్రపంచం అంచులపై భగ్నమయ్యే ప్రాణికోటినే చూస్తావు కాని...ఆకాశవీధుల్లో విహరించే ఆనందమూర్తులను చూడలేవు... శృంఖలాబద్ధులగు బానిసల కన్నీరే గాంచగలవు గాని స్వర్గానందాన్ని అనుభవించే ఆనందోపాసకుని ఆనందాశ్రువులు గాంచలేవు...'

'ఇంకా...ఇంకా...'

'సంఘం ఇనుపపాదాలక్రింద బలియై, రక్తం కక్కుకొని, అరిచే ప్రాణికోటి ఆక్రందనాలను. వినగలవుగానీ—పరవశులై ప్రణయోపాసకులు పాడుకొనే మధురగీతాలు వినలేవు...'

'చాలు చాలులే నీ ఉపన్యాసం...నీవొక భావకవివి బయలుదేరావు. మాట్లాడితే—'మధురం—ప్రణయం—వలపు—ప్రేయసి—రసపిపాసి ప్రేమోపాసన— ఆనందోపాసన...' అంటూ నాలుగు మాటలు ఏరుకుంటం—అటు ఇటూ మన్మథబాణాలలాగవి పరివేయటం. అంతేగా.'

'అంతకంటె ఎక్కువేం గ్రహించగలవు. ప్రేమలేని జగతి వెన్నెలలేని రాత్రి ప్రాణంపోయిన శవం...యువతీ యువకుల కలియికలేని ప్రకృతి—వర్షంలేని మందు ఎడారి; బీడువారిన పొలం...

రాము! జీవితం ఒక మధురస్వప్నం.

క్షణ క్షణం ఆనంద ముద్రితం...

అట చూడు పూవు వికసించింది...ఆ పుష్పపాత్రలో గోరు వెచ్చని మకరందం అంచులకు తట్టింది... ఆత్మీయునికొరకు ఎదురు చూస్తూఉంది...తన ఆత్మీయుడగు భృంగకుమారకుడు వచ్చాడు... మకరందాన్ని ఆస్వాదిస్తున్నాడు...

ఇరువురూ ఆనందపులకితగాత్రులౌతున్నారు...

ప్రకృతి పరవశం పొందుతుంది ఆ తుమ్మెద పాటకు...

అటువంటి ప్రియుల మధుర సంగమానికి—రస తన్మయులు ఆనందించాలి గాని—అసూయాపరవశులౌటం న్యాయమా

రాము! ఈ ప్రకృతి ఒక ఆనంద మందిరం...నాటకశాల...

ఇందు సెలయేటి కెరటాల మృదంగ రవాలు ;
భృంగకుమారుల వీణానినాదాలు ;
కోకిల సార్వభౌముని తీయని పాటలు
నెమలి పడుచు అమరనృత్యం ;
పూలకన్నెల లతాడోలికలు ;
ఒకటేమిటి ?

శారద చంద్రుని దర్శకత్వం (Direction) క్రింద నడపబడు ఈ ప్రకృతి రమ్యనాటకాన్ని దర్శించు...జన్మతరిస్తుంది. బ్రతుకు అమృతప్లావితం అయిపోతుంది...

రామం! పంచభూతాత్మికమైన ప్రకృతిలో పుట్టాం—
పద...పద...ప్రకృతిలో పరమాణులమై కలసిపోదాం...
సారధి తన్మయుడయిపోయాడు...
అతని కన్నులు చెమ్మగిల్లాయి
రామం ఆశ్చర్యపోయాడు.

'సారధీ! నీ మాటలు వింటూఉంటే నావంటి పామరుని హృదయంలోకూడా మార్పు కలిగేటట్లుఉంది.'

'మార్పు కలిగితే—పాషాణంవంటి హృదయం పుష్ప సదృశం కాదూ?'

'అవును బాగా చెప్పావు'

'ఈ కళాశాలలోకంటే, ప్రకృతి పాఠశాలలో చదువుకుంటే మనం ఎంతో విజ్ఞానవంతులం కాగలం'

లేకపోతే పనిపాటలకోసం చదువుకొనే—ఈ పాడుచదువులో ఏముంది? విజ్ఞానమా? దిబ్బా!

'డాంభికత్వం వస్తుందికదోయ్ రామం!'

డబ్బంతా ఆరిపోయిం తరువాత—మిగిలేది డాంభికత్వమే అన్నీ ఉన్నా ఇస్తరి అణిగేఉంటుంది. ఏమీలేనిదానికే ఎగిరిపాటు.'

'మంచిది మన ఇస్తళ్ళు మనకోసం హాస్టలులో ఎదురుచూస్తూ ఉంటాయి పద.'

'అవును పాడుసాంబారు చల్లారిందంటే పాచికంపు కొడుతుంది'

'అయ్యరు చేతినుంచి జారినచెమటతో కలిసిందంటే ఇంకా రుచిగా ఉంటుంది'

'కేవలం గర్భగుడి బురదనీళ్ళే'

'లేకపోతే గంగోదకాలా?'

'బాగుంది బాగుంది పద పద'

ఇద్దరూ నవ్వుకుంటూ హాస్టలుకు బయలుదేరారు.

ఆహా విద్యార్థిరాజా విట సార్వభౌమా!

అని వారి జీవితాలకంటే స్వతంత్ర జీవితాలు ఉంటాయి.

వారే ఆనందమూర్తులు—

ధన్యజీవులు...

* * * *

2

'ఏమిట్రా! ఎన్ని బోటిల్సు పగలకొట్టావేమిటి ? రూమంతా గుమ్మైపోయింది ఒకటే వాసనే ఆటోదిల్ బహారులాగ

'ఏం గోలచేస్తావులేరా ? శేషూ

'గోలేముంది? అయితే ఆ 'స్నోబోటిలు' ఈ 'పవడర్' డబ్బా ఈరోజుల్లో ఆఖరేమిటి? వారురేట్సు (War rates) రా బాబు కొంచం జాగ్రత్తగావాడు'

'పోనిద్దూ వెధవజీవితం 'Life is for enjoyment' అన్నారు. జీవితం అంతా ఆనందించడానికే మనం పుట్టింది ఆనందో బ్రహ్మ' అన్నారందుకే'

'బలేవాడవురా సారధి...ఇంతకూ ఇవాళేమిటి గిరాకీ'

'ఇంకా తెలీలేదు నీకు.'

'ఏమిట్రా అదీ ఏమీ తెలీలేదే'

'ఒక్క రామం ఛాందసుడనుకున్నాను. నీవు కూడా ఉన్నావు ? ఇవాళ గరల్సు (Girls) ప్రోగ్రామ్ ఉందని మరచిపోయావా?'

'Oh I see...మరచిపోయాను అందుకా ఈ అడావుడి ! '

'మరింకెందుకు కను కున్నావు ?'

'అయితే నీరద డాన్సు చేస్తుందన్నమాటే ? '

'ఇంకా సంశయమా'

'నీతో చెప్పిందా ?'

'చెప్పకపోతే నాకెలా తెలుస్తుంది ?'

'ఇంతకూ అదృష్టవంతుడవు రా బాబు'

'ఇంత మాత్రానికే'

'మహా మహా కొమ్ములు తిరిగిన ప్రొఫెసర్లకు...లొంగలేదా ఘటం...'

'వారు వయసు మరలిన ముసలివారు కదూ!'

'అందుచేతే ఆశ ఎక్కువ'

'ఏదోలే వాళ్ళ కర్మం'

'అయితే నేనూ ఒక 'కోటింగ్' కొట్టి తయారౌతా ఉంటావా?

'చెప్పలేను...రామం వస్తే వెళ్ళిపోతాను'

'అవున్లే...లేకపోతే ముందు సీట్లు దొరకవు'

అంటూ శేషు వెళ్ళిపోయాడు...

సారథి అభినవ మన్మథుని లాగ తయారయ్యారే—

అంతలో రామం వచ్చాడు ఇద్దరూకలసి హాలుకు బయలుదేరి వెళ్ళారు...

♦ ♦ ♦ ♦

నీరద డాన్సు చేస్తుందంటే నీరద డాన్సు చేస్తుందన్న మాట హాలంతా పాకిపోయింది...విద్యార్థుల ఆనందంవర్ణనాతీతం...

'నీరదకు భరతనాట్యంలో పెట్టింది పే రని కొందరు...'

'చెక్కేస్తుంది— 'కుమ్మేస్తుంది— పొడిచేస్తుంది—' దం చేస్తుంది—'

ఇలా 'రిమార్కులు' ఆమె విషయంలో చెలరేగిపోయాయి

తొమ్మిది గంటలయింది ప్రారంభించారు చప్పట్లు, విజిళ్ళు హాలంతా దద్దరిల్లిపోయింది— దానితో కెర్టన్ ఎత్తారు.

'బెంగాలీ నృత్యం' అంటూ పదిమంది స్త్రీలు తయారయ్యారు తిరగళ్ళలాగ తమ పిరుదలను త్రిప్పుతూ...దానితో గోల ప్రారంభం— లోపలనుంచి 'వచ్చేయండి వచ్చేయండి అల్లరి ఎక్కువై పోయింది' అని 'లేడీ వార్డన్ గారి సంజ్ఞలు దానితో వాళ్ళు వెళ్ళిపోయారు మరీ చప్పట్లు మిన్నులు ముట్టాయి'

తిట్టుకొనే ఆడువాళ్ళు తిట్టుకుంటూనేవున్నారు—

బరి దిగిన మగవారికి లెక్కేముంది ?

అరగంట గడిచింది—

కుఱ్ఱవాళ్ళ అల్లరి ఆగలేదు

నీరద గురించి కళ్ళ అద్దాలలోనుంచి ఖంగారుగా చూస్తున్నాడు సారథి—

అతగాడు పడే అవస్థ కనిపెట్టాడు రామం

'ఏమిట్రా! బురద పాంలాగ తలపైకెత్తి మరీ చూస్తున్నావ్?

'ఉండరా బాబు'

'ఏం ములిగి పోయిందిరా నాయన!'

'నీరద డాన్సు ఉందో! లేదో!'

'ఉంటే కనబడు తుందిగా కాకపోతే కళ్ళద్దాలను ఒక సారి కర్చీఫ్‌తో మెరుగుపెట్టు'

'అబ్బా! ప్రాణం పోతూ నేనేడుస్తూ ఉంటే— ఈ జోల పాట లేమిటి?'

'మీ నీరద పాటలకంటే బాగానే ఉంటాయిలెద్దూ! ఇంతకూ నీవు వలచింది రంభ'

'సరే నీవు వలచింది రండో—బండో—రాతిగుండో...ఊరుకో బాబు తెల్లారి కప్పు కాఫీ ఇద్చుకుంటాను'

'ఆ అణా డబ్బు లిలా పారేయి—మాట్లాడితే 'ఛీ' అవి పిలువు

'పిలుస్తా పిలుస్తా అదిగో కెర్టన్'

'ఎత్తారూ'

'అదిగో చూడవోయ్'

♦ ♦ ♦ ♦

అది యమునాతటి పశ్చిక—నే తమాలవాటి

నిభృత నికుంజరి శారద చంద్రికలు

నికుంజంలో లతాడోలికల శ్యామ సుందరుడు

రాధ! కృష్ణానురక్త; విరహిణి—

కృష్ణాన్వేషణమున యమునాతటికి బయలు దేరింది

చెరిగిన ముంగురులు చిరుముత్తెముల చిత్తడిచెమట అర్ధనిమీలిత నయనాలు—హృదయ పరిదగ్ధ అధర మధుభాసక్త

పాపం రెండు చేతులనెత్తి కృష్ణుగురించి పరితపిస్తూ వస్తూ ఉంది రాధ పాత్రధారిణి ఎవరు ?

ఇంకెవరు ?

మన ' నీరదే !'—

ఆమె పాడు కుంటూ వస్తూఉంది—

విద్యార్థినీ విద్యార్థులు దిగ్భ్రమతో పాట వింటున్నారు—

పరవశులై యారు—

ఆకు కదిలినా—పూరేకు జారినా వినబడేంత నిశ్శబ్దంగాఉన్నాడు

రాధికా గీతం :

కృష్ణా కనుపించవా ! మురళి వినుపించవా ! ॥కృష్ణా॥

విరహిణీ వధ సేయ మురళి నాపితివా ! కృష్ణా

మధు కణము లోలుకు నీ అధర మధువును గ్రోలి అలసిపోయినదా ! మురళి సొలసిపోయినదా !

కృష్ణా కనుపించవా మురళి వినుపించవా ! ! ! !

ఈ పాట పాడు కుంటూ రంగస్థలంమీదకు వచ్చేసింది నీరద

' ఓహో ! ఓహో !' అంటూ ప్రేక్షకులంతా తన్మయులయ్యారు వారి హృదయ నికుంజ వీధులు మధు స్నపితాలయ్యాయి వారి జీవితాలు రసవద్భరితాలయ్యాయి.

ఆమెది వసంత కోకిలను మించిన తీయని గొంతు

శ్రావణ మయూర నృత్యానికి మించిన అమర నృత్యం—

ఆమె చలిత నయనాలు—విదళిత కలువపూమాలికలు...

అని ప్రేక్షకుల హృదయ నిర్భేద విమలిప్త మన్మథాస్త్రములు పాటకు తగిన అభినయం.

అభినయానికి తగిన ఆకర్షణ...

సాక్షాత్తు శారదాదేవి అని కొందరు—జయదేవు మనస్విని పద్మావతి...అని కొందరు...స్తుతులకు లోటేమిటి?

ఆమె చక్రభ్రమణంలో—వారి హృదయాలు కాలరథ చక్రము అయ్యాయి...ఆమెతోపాటు గుండ్రంగా తిరిగిపోయాయి—

ఆమె రంగంమీద గంతులు వేసిందంటే—వారి హృదయాలు చిందులు త్రొక్కుతూ ఉన్నాయి.

ఆమె చిన్ని నవ్వున వెన్నెల కురిపించిందంటే—మన్మథుడు వారి హృదయ మధనంచేసి తీయని వెన్న తయారు చేశాడన్నమాటే...

అదేమిటి? ఇదేమిటి?

ఆమె ఆడింది ఆట, పాడింది పాట.

ఆమె కాటుక రేఖలవంటి కన్నుల నీడల—వారి శృంగార రస రాజ్యాలను నిర్మించుకొన్నారంటే అతిశయోక్తి గాదు...

ఆమె ఆడింది-పాడింది—పరవసులను చేసింది. మెఱపులా మాయమైపోయింది. వారి కన్నులనిండిన శ్రావణ మేఘాలు అమృత వృష్టిని కురిపించాయి...

ఆమె నృత్యభంగిమలలో ఎన్నోసార్లు 'సారథి' ని ఆమె హృదయసారథిని చేసింది...అతడు 'విజయ సారథి' అయ్యాడు...అతని పాదాలను నవ్వుపువ్వులతో ఆరాధించింది.

అతడు మైమరచాడు...

ఈ ప్రపంచంలోనే లేడేమో...

ఆమె నృత్యం కాగానే...నిట్టూర్పు విడిచి...లేచినిలబడ్డాడు.

రామం అతని వీపు చరిచి...

'ఏరోయ్! సారథి! ఏమిటలా లేచావు?

'ఆ విజయ శారదకు—ఈ శారధి అభివందనాలు అర్పించాలి'

'ఏడిశావులే కూర్చో...లేడీవార్డన్ ఉంది'

'ఉంటే.'

'మనకు 'పర్మిషన్' లేదుకదరా ?'

'పర్మిషన్' లేదూ! ఒకరిచ్చేదేమిటి ? నేనే వెళతాను...డిస్ మిస్ చేస్తారా కాలేజీలోనుంచే వెళ్ళిపోతాను.'

'బాగుంది...అసలు తలుపేసుంటే ఎలా వెళతావు.'

'తలుపులు వేసిఉన్నాయా ? ఛీ. ఛీ. వెధవ స్వార్థం—అయితే నేనిక్కడ ఉండలేను...ఇంటికి వెళ్ళిపోవాలి'

'ఏం ?'

'నా లేతహృదయం ఈ ఆనందాన్ని భరించలేక బద్దలైపోతూ ఉంది. నా రక్తనాళాలు ముడివడిపోతూ ఉన్నాయి. నా భావనలు మెరుపులులా మెరిసిపోతున్నాయి నాతలలో...నాహృదయంలో ఆనం దసముద్రాలు ఉప్పొంగి పోతున్నాయి...నేనిక్కడ ఒక క్షణంకూడా నిలువలేను...నిలువలేను...'

సారథి ఆమాటలంటూనే, గుమ్మందాటి, చీకటిలో నీలిమును గులా కలసిపోయాడు...

'వీని మతి పూర్తిగా పోయింది-ఇంక లాభంలేదు.' అని అను కుంటూ రామం కుర్చీలో కూలబడ్డాడు.

సారథి తనగదిలోకివెళ్ళి పక్కమీద వాలిపోయాడు.

'అబ్బా! మా నీరద లావణ్యం నేటిలావణ్యంలో ఎందుద్విగుణీ కృతం అయిపోయింది...ఎన్నివేల హృదయాలను పరవశం చేసింది. ఎందరి హృదయ సింహాసనాలమీాద, ఆమెను ఆరాధ్య దేవతకింద ఆరాధించారో...'

వసంతకోయిల పంచమస్వరం సాధించటానికి మానీరద గానం విని ఎంతసిగ్గు పడుతుందోకదా! అసలా గాత్రానితో మేళవించే శ్రుతు లీ ప్రపంచంలో ఏవీ? తుప్పుపట్టిన నారద తుంబుర వీణలు ఎలా పనికి వస్తాయి ?

అంత బరువుకలిగిన ఆపిరుదులను భరించలేని ఆ లేత పాదాలెంత కందిపోయారామో పాపం! గులాబీపూలవలె ఎఱ్ఱవారిన ఆమె పాదాలపైన ఆనందాశ్రువులనైనా విడువలేక పోయాను...అటు స్తనభారాన్ని భరించలేక—ఇటు శ్రోణీభారాన్ని వహించలేక - లేతీవ వంటి ఆసన్నని నడుము ఎంత జవజవ లాడిపోయిందో పాపం! ముక్కలై విరిగిపోతుందేమోనని భయంవేసేది మధ్యమధ్య...

కాని...నాభయ చపలత గ్రహించికాబోలు, మధ్య మధ్య- 'భయపడలేదు ప్రియా! భయంలేదు' అనునట్లు కనుకొలకుల చిరునవ్వు ముత్యాల చిలుకరించేది...ఎంత దయార్ద్ర హృదయిని...

అబ్బా ఆపదే విన్యాసం-

ఆలాస్యం విలాసం...

ఆనయనాభినయం...

ఆశ్రావ్య సంగీత సౌకుమార్యం...

ఎవరు మరచిపోగలరు ? ఎలా మరచిపోవటం ? మానీరదకీలలిత కళాభిలాషణ, ఏజననాంతర ప్రాభవమో! ఇట్టి లలితకళామూర్తి... తన మధుర హృదయాన్ని ఈ సారధికి అంకితం చేసిందా? ధన్యుడను ధన్యుడను అతడానందంతో ఆమెను తలంచుకొంటూ ఉన్నాడు.

ఆహా! వలపులో ఎంత కలవరింత ఉంది!

♦ ♦ ♦ ♦

3

పచ్చని వరిచేలు ప్రక్క పంటకాలువ ఎగిరిపడే గండుమీలు- వడ్డున వాటిని చూచేసారధి సంధ్యా మసృణారుణ కోమల కాంతులు చల్లని పిల్లవాయువులు చేలలో కల్మషంలో లేని కాపువనుచులు

ప్రకృతి సుందరి వలపు టుయ్యాలలో ఊగిలోతూఉంది ఆ ప్రశాంతవాయు వీచికలలో

సారథి నీరదకోసం ఎదురు త్రోవలు చూస్తూ ఉన్నాడు. అసాయం సమయం వారి సాంకేతిక స్థలం మార్చుకున్నారు. కళాశాల ఆరామంలో అయితే, కన్నులు పొడుచుకుంటున్నారు మిగిలినవారు— ఇరువురు ఆనందంగా ఉంటే చాలు చూడలేరు.

ఆరు గంటలు కొట్టి అరగంట గడిచింది.

ఇంకా నీరద రాలేదేం చెప్మా !

ఏదైనా ‘ ఎంగేజ్‌మెంట్ ’ ఉందా?

ఉంటే నాతో చెప్పదూ

ఆలోచనలపైన ఆలోచన ఆతృత అధికం ఏకాకి వియోగి

ఇది ప్రణయ నాటకంలో ప్రథమరంగం

‘ నిజానికి నేనెంత ఆతృత పడుతున్నానో మానీరదకు మాత్రం అంత ఆతృత ఉండదూ! పగలల్లా ఎండలో మాడిన ఈపిల్ల కెరటాలకు, సాయం కాలం చల్లగాలుల యందు మమత ఉండదు ! అలాగే పగలల్లా వేడెక్కిన గాలికి— సాయం సమయంపిల్ల కెరటాలతో సరసాలాడ దామని ఉండదూ ?

చంద్రుడు కలువగురించి ఎంత తహతహ లాడతాడో—

కలువపూవూ అంతే

ఇంతకూ ఇంకెంత సేపుండాలో

భావాలపైన భావాలు హృదయం బరువెక్కింది—నిట్టూర్పులు—కన్నీళ్ళు ఇది ప్రణయ నాటకంలో ద్వితీయరంగం

విశాలాకాశం చిన్నచిన్న మబ్బులు పరుగెత్తే రెండు పక్షులు రెక్కలు జతచేశాయి దంపతులేమో! లేకప్రియులో!

ఆ దృశ్యం ప్రణయోన్మాదులకు బాధావహం

వేడి గాల్పులకు పగిలి పోయిన భూములాగ—

వేడి నిట్టూర్పులు అతని పెదెవులు పగిలిపోయాయి.

‘ అబ్బా! ఆకాశం మీద నీరదాకి నాహృదయంలో నీర

దకు సంబంధం ఏమిటో! ఆమేఘాన్ని చూస్తూ ఉంటే నా ప్రియురాలపై బాధ ఎక్కువై పోతూ ఉంది—

అయినా నీరద నీరద అంటూ కలువరిస్తున్నాను. మా ఇరువురకు ఎడబాటు దుర్భరం అది నిశ్చయం కాని 'నీరదా! మన ప్రణయాన్ని పరిణయంచే పవిత్రం చెయ్యాలి...నీ అభిప్రాయం ఏమిటి?

అని నేనెప్పుడైనా అంటే...'సారథీ! ప్రణయానికి ఆఖరుమెట్టు వివాహంతో వియోగభరం సడలుతుంది వియోగంలేని హృదయం శ్రావణ మేఘాలకు వెలియైన శారద రాత్రి...మేఘాలు లేకపోతే మెరుపు తెలాగుంటాయి......కష్టంలేకపోతే సుఖంలో మాధుర్యం ఏముంది! కాబట్టి మన హృదయాలకు ఆరాటం అవసరం మన జీవితాలకు వియోగం ముఖ్యం. రేయింబవలూ చందమామ మనల నంటే ఉంటే...చందమామపై మమతేముంటుంది సారథీ! అందుచేతే ఎంతగా ప్రేమించుకొన్నా పెండ్లిచేసుకొని ఒకే ఇంటిలో అంటిపెట్టుకొని సంవత్సరాల తరవున ఉంటే ఆ ప్రియుల అనురాగం...బిగువు సడలిపోవటలి ప్రత్యక్షంగా చూడటంలేదూ మనం! ఆలోచించిన మాత్రన్నే అనుభవానికి రావటంలేదూ మనకు...?' అంటూ సామాన్యులకు అందని విషయాలను బోధిస్తుంది.

పోనీ మానీరద చెప్పినట్లే ఇలా బ్రహ్మచారిగానే ఉందామూ అంటే...ఇంటివద్ద మా తల్లి దండ్రిలు ఒప్పుకోరు!

నేను శెలవల్లో ఇంటికి వెళ్ళి నప్పుడల్లా నా కొరకు ఎన్నో సంబంధాలు కుదుర్చుకొని సిద్ధంగా ఉంటున్నారు...వాటికన్నిటికీ ఏవేవో వంకలు చెప్పే సరికి నాతల ప్రాణం తోక్కొస్తుంది.

ఇలా ఎంత కాలం ఆపగలను.

అక్కడకూ మొన్న పర్యాయం రహస్యంలేకుండా సిగ్గువిడిచి చెప్పాను. నాకూ నీరదకూగల సంబంధం నీరదను తప్ప మరొకరిని చేసుకోనని. ఊరుకుంటారా! అయితే ఆమెనే వెంటనే చేసుకో మని బలవంతం ప్రారంభించారు.

వీరు చూస్తే ఇలా గంటున్నారు;

ఆమె చూస్తే అలా గంటూఉంది,

ఇప్పుడు కర్తవ్యం ఏమిటి?

ఆమెకు మాత్రం నావంటి ఇబ్బంది ఇంటి వద్దకలుగకుండా ఉంటుందా? రాతిగుండెతో ఆకష్టాలన్నీ ఆమె భరించటంలేదూ? ఆమే భరించినప్పుడు నేనెందుకు భరించకూడదూ?...

భావ శిథలత నశించింది...ఒకనిర్ధారణలోకి వచ్చేశాడు. ఇది ప్రణయ నాటకంలో తృతీయ రంగం

అతడలాగే కూర్చొని మట్టిబెడ్డలను కాలువలో వేస్తున్నాడు...బెడ్డ చుట్టూ చక్రాలు చక్రాలుగా నీరు తిరుగుతూఉంది అతడానందంతో చూస్తున్నాడు.

ఇది ప్రణయ నాటకంలో చతుర్థరంగం

'ఎవరది?'

'... ... ...'

'సారధీ!'

'నీరదా!'

'నీవులేని నా కళా సంపద ఏముంది సారధీ? నీవు నవ్వావంటే—నాహృదయంలో సహస్ర వీణియల నిస్వనం, ఒక్కసారిగా వెలువడుతుంది నీవు మనసార మాట్లాడావంటే—నాతలలో అమృత వాహినుల కదిలికలు కనుపిస్తాయి కన్నెవలపులు దాచుకున్న నీ చల్లనిచూపుల చూచావంటే—నా జీవితం కళాప్లాలితం అయిపోతుంది.

సారధీ! నీవే ఈ నా కళా ప్రపంచానికి సార్వభౌముడవు.

నా జీవితానికి అధి నాధుడవు

నా హృదయోద్యాన వనానికి వసంతుడవు

నా ప్రణయ మధువు నాస్వాదించే మధుకరుడవు

'నీరదా! నీమాటలచే నన్ను మరింత వెఱ్ఱివానిని చేస్తున్నావు. ప్రకృతి తలపై నడిపిస్తున్నావు...'

'ప్రణయలాలనలు—ప్రకృతికి అతీతులుకదూ!'

'అవును నీరదా! మన ప్రణయప్రపంచానికి మనమే సృష్టికర్తలం దానిలో ఆనంద సింహాసనాన్ని పరిపాలించేది మనమే'

'కాదామరి...'

'నీరదా! ఈ చంద్రికలు నీ కన్నులలో అనురాగామృతాన్ని ఎలా గిల కొడుతున్నాయో చూడు!'

'గిలకొట్టనియి...తయారయ్యో వెన్న నీనోటికే అందిస్తా'

'తప్పవుకదూ!'

'తప్పను'

'అలాగైతే...అదిగో తయారైంది...ఇవ్వు ఇవ్వు'

అంటూ ఆమె అధరంలో...మధువు నాస్వాధించాడు

కొబ్బరిచెట్టును మాలతీలత పెనవైచుకుంది

కలువ పాత్రిలోని మకరందాన్ని తుమ్మెద త్రాగుతూఉంది

మల్లెపూ హృదయంలో చంద్రుడు తొంగి చూస్తూన్నాడు

రెండు మబ్బుతునకలు కలసి—ఏకమై—ఆకాశంమీదనుంచి తొంగిచూసే చంద్రుడ్ని కప్పివేశాయి

ఆహా! ప్రకృతి ఎంత ప్రణయోల్లాసిని

ఎంత ఆనంద విహారిణి...

4

హాస్టలు వార్డన్ నిప్పులు కక్కుతూఉంది

ఏడుగంటలైనా నీరద రాలేదు...మిగిలిన పిల్లలందరి భోజనాలు అయిపోయాయి...నీరద ఎక్కడకు వెళ్ళింది? అని అందర్నీ ప్రశ్నించింది తగిన సమాధానం ఏవరూ ఈయలేదు.

ఆమెకు ఆందోళన ఎక్కువై పోయింది

గుమ్మంముందు పచార్లు చేస్తూఉంది

అంతలో జంకూ గొంకూ లేకుండా తయారయింది మన నీరద లేడీ వార్డన్‌ని చూచింది లెక్కచేయకుండా లోపలకు వెళ్ళబోయింది

'నీరదా ?'

'ఏమండీ ?'

'ఇప్పుడు టయిమెంతైందో తెలుసునా ?'

'తెలీదు'

'తెలిస్తే ఇంత ఆలశ్యంగా రావను కుంటాను'

'యస్—'

ఆమె లోపలకు నిర్లక్ష్యంగా వెళ్ళిపోతూవుంది

'నీరదా ! ఎక్కడక లావెళుతున్నావు ?'

'భోజనానికి'

'ఇంకా భోజనం ఏముంది? అందరిభోజనాలూ అయిపోయాయి'

'అయితే నేనుకూడ భోంచేసి వస్తానుండండి'

'నీకు భోజనంలేదు'

'ఏం ?'

'ఏడు గంటలు దాటిం తరువాత భోజనం ఎక్కడుంది'

'సరేలెండి ఏపాలో తాగి పడుకుంటాను'

ఆమె మళ్ళీ వెళ్ళబోయింది... లేడీవార్డన్‌కు ఆమె నిర్లక్ష్యం చూచి మరీ సహించ లేకపోయింది.

'నీరదా ! నీవు హాస్టలురూల్సు బట్టి నడవటంలేదు తెలుసునా?'

'అలా నడిస్తే ఆరున్నర లోపుగా వచ్చేయను'

'ఇంత ఆలశ్యంగా రావడానికి కారణం ఏమిటి ?'

'ఎక్కువదూరంగా షికారు వెళ్ళటమే'

'అంత దూరం ఎందుకు వెళ్ళావు ?'

'ఆరోగ్యం బాగుంటుందని మీరేగా మొన్న చెప్పారు ఆరోగ్యం కొరకు స్త్రీలుకూడా (Exercise) ఎక్సర్ సైజ్ చెయ్యాల...'

'అంటే నియమ రహితం అయిన జీవితం గడపమనా ?'

'అరగంట దాటితేనే జీవితం నియమ రహితం అయిపోతుందా'

'కాదామరి'

'అయితే క్షమించండి...'

'ఇలాఎన్నో సార్లయింది'

'దానిలో ఇదొకటి'

'నీరదా ! నీ ప్రవర్తన నాకేమీ నచ్చలేదు'

'సారీ...(Sorry)'

'నీవల్ల మిగిలిన ఆడపిల్లలంతా పాడై పోతారేమో నని నా భయం'

'పాడవరులెండి...భయంతో బాధపడకండి'

'ఇంకా పాడవరేమిటి ? ఒక ప్రక్కనుంచి పాడై పోతూవుంటే— పరీక్షలలోనా, నీకు మార్కులు బాగా రావటంలేదు...చదువా చదవటంలేదు. ఎప్పుడూ 'స్నో' లు 'పౌడర్లు' పులమటం...డబ్బంతా తగలేసి బట్టలుకొంటం—'షూ' లు మార్చటం—షోకుచేయటం తప్ప మరొకటి కనబడటంలేకు...'

నీరదా ! మీవారు నీ గురించి డబ్బెంత కర్చేస్తున్నారో తెలుసా ? కష్టపడి చెమటూడ్చి వారు డబ్బుపంపుతుంటే నీ కీ అనవసరపు కర్చులేమిటి ?

'నేనేమీ అనవసరపుకర్చులు పెట్టటంలేదు...స్త్రీలకు అందం ఆభరణం...అందంలేనిస్త్రీ అడవిలోపండిన వెన్నెలవంట. ఆనందాన్ని రక్షించుకుంటానికి ఇవన్నీ అవసరమే...'

పైగా మావాళ్ళేమీ చెమటూడ్చి డబ్బుకష్టపడి పంపటంలేదు. మాతాత గడించిన పాపపు ఆస్తి కావలసినంత ఉంది...ఏం పండినా ఇప్పుడే...తరువాత పెళ్ళిలయితే దమ్మిడీ ప్రాప్తిఉండదు.

: ఏం? '

'అంతా మా అన్నదమ్ములే అనుభవిస్తారు...ఆడజాతికి కన్న తండ్రి ఆస్థిలో కాణీ కూడా పంచరుగా... '

'నీరదా! ఏమైనా చెప్పు...నీవల్ల ఆడపిల్లలంతా పాడై పోతున్నారు...

'అంతా! '

'నిశ్చయంగా...'

ఆమె మాట్లాడకుండా రెండగలో తనగదిలోకివెళ్లి-ఒకచేతిలో 'బేగ్' మరొక చేతిలో 'బిపాణా' పట్టుకొని తయారయింది. లేడీ వార్డన్ చూచి ఆశ్చర్యపోయింది__

'నీరదా! ఏమిటది ? '

'కనబడటంలేదండీ...సామాను '

'ఎక్కడికిలా ? '

'స్టేషనుకు '

'ఎందుకు ? '

'మా వూరు వెళ్ళటానికి '

'మీ ఊరెందుకు ? '

'స్వతంత్రంగా బ్రతకటానికి...హాయిగా తిరగటానికి...ఏదు గంటలైనా భోజనం చేయగలగటానికి...'

'నీరదా! వట్టి అల్లరిపిల్లవై పోతున్నావు...ఒక భయంలేదు. ఏమీ లేదూ ? పద...పద...... ఇద్దరం భోంచేద్దాం......వెళ్ళావు గాని...'

'ఏమిటి ? మీరింకా భోంచేయలేదూ! '

'నీవు భోంచేయందే ఎలా భోంచేస్తాను '

'అందరి భోజనాలూ అయ్యాయి. '

'అహా '

'అయితే మీరొక్కరే నాకోసం ఉన్నారన్నమాట'

'అవును.'

'అబ్బా! నేనంటే మీకెంత అభిమానమండి...'

'సరే...పద...పద పొగిడావుగాని...'

'తేంక్సు...వెంకప్పా! అమ్మగారికి నాకూ భోజనం వడ్డించు'

'వడ్డించే వుంచానండి'

'నాకంటే అసాధ్యుడులాగున్నాడే వాడు'

'అందుకు లోటా'

ఇద్దరూ నవ్వుకుంటూ భోజనానికి వెళ్ళిపోయారు.

♦ ♦ ♦ ♦ ♦

తాగినవాని కళ్ళులాగ—కాలం గిఱ్ఱుమని తిరిగిపోయింది.

యుద్ధాలొచ్చాయి

ప్రళయా లొచ్చాయి

దేశాలు మారిపోయాయి

ఎన్నోమార్పులు గలిగాయి దృష్టిలో

కాని—

మన సారథి సీరదల ప్రేమమాత్రం మారిపోలేదు...రోజులు గడిచినకొద్దీ వారిప్రేమ మరింత వృద్ధిపొందింది. వారి ప్రేమబంధం దృఢబంధం అయింది...ఒకరివిడిచి మరొకక్షణం ఉన్నారంటే స్వదేశం విడిచి పరదేశం వెళ్ళిన ప్రాణులులాగ-అల్లాడిపోతున్నారు...

ఎవరెన్నను కున్నా లెక్కచేయకుండా...రోజూ ఎక్కడో ఒక చోట కలుసుకుంటూ ఉన్నారు...నవ్వుకుంటూ ఉన్నారు...ఇంక మాటలకు, పాటలకు, లోటేమిటి?

వారి పరీక్షలు దగ్గరకు వచ్చాయి....

రేయిం బవలూ చదివిశ్రమ తీరటానికి సాయంకాలం తప్పకుండా కళాశాల ప్రక్కనున్న పంట కాలువవద్ద కలుసు కుంటు

న్నారు...హృదయానికి హత్తించి కష్టసుఖాలు సమంగా పంచుకునే వారు...

అలా ఎంతకాలం ?

ఆనందం అరక్షణం—కష్టాలు కలకాలం ?

పరీక్ష లయ్యాయి—శలవ లిచ్చారు—ఎవరిఊరు వాళ్ళు బయలు దేరారు.

అబ్బా ! ఆనాటిరాత్రి దృశ్యం వర్ణించలేం... 'ప్లేటఫారం' నిండా 'స్టూడెంట్లే'...దసరాశెలవలు. పదిహేనురోజుల మార్పు... గుంపులు గుంపులుగా యువతులంతా ఒకమూల కూర్చున్నారు. ప్లాటఫారం అంతా యువకులే...కనులపండువగా ఉంది ఆదృశ్యం.

ఆ యువతీ యువకులలో జంటలు జంటలుగా—ఆచెట్ల నీడలలో చేరి గుసగుసలు. వారినిచూచి మిగిలినవారు కిచకిచలు...

ఆజంటలలో ఒకమింట మన సారధి నీరదలు

'దెన్ నీరదా ! గుడ్‌నైట్'

'గుడ్‌నైట్'

అత డానందంతో టివెళ్ళి ట్రియిను ఎక్కాడు.

ట్రియిను వెళ్ళిపోతూఉంది. కాలం వెళ్ళిపోతూఉంది. మళ్ళీ 15 రోజులకుకదా కలుసుకుంటం. ఈలోపుగా ఎన్నిమార్పులో ఎవరు చెప్పగలరు.

♦ ♦ ♦ ♦

5

కళాశాల తెరిచారు—కలకల లాడుతున్నారు విద్యార్థి విద్యార్థినులు—పదిహేను రోజులు గడచాయి.

శనివారం మధ్యాహ్నం ఆడపిల్లల హాస్టలుముందు జట్కా ఆగింది. లేడీవార్డన్‌గారు కేరు. పడుచుపిల్లలంతా రంగురంగుల సీతా

కోక చిలుకల్లాగ దిగారు మేడమీదనుంచి, ఆ నూతన వ్యక్తిని ఒక వింత మృగాన్ని చూస్తున్నట్లు చూస్తున్నారు. ఎలుగుబంటి అను కున్నారో, కోరలు తీసిన కోడి తాచనుకున్నారో—

'ఏవరు కావాలి?'

'నీరద ఉందా అండీ'

'నీరదా!'

అంతా పక్కుమని నవ్వారు. అతని కడుపు మండింది.

'ఏం! అలా నవ్వుతున్నారు'

'ఈ హాస్టలులో ఒక్క నీరదే ఉండటంచేత వచ్చేపోయే వా రందరికీ సమాధానం చెప్పలేకపోతుంది పాపం. ఏ వెయ్యిమంది నీరదలో ఉంటే బాగుండునని నవ్వాం'

'అదా అండి సంగతి. ఆమె కొక్కడా తీరుబడి లేదన్నమాట'

'చిత్రం చిత్రం తమరా 'విజిటర్సు రూములో' కూర్చోండి. పిలుచుకువస్తాం'

అతడేదో ఆలోచిస్తూ కూర్చున్నాడు. ఆమె స్లిప్పర్లు టక్ టక్ మంటుంటే టిప్ టాప్ గా తయారయింది.

'హాలో! నీరదా!'

'హాలో! శ్రీధరం గుడ్ మోర్నింగ్. ఎప్పుడొచ్చావు'

'ఇంతకు ముందే'

'అయితే సామానులు ఎక్కడపెట్టావు'

'ఊరులో మెజస్టిక్ హోటలులో పెట్టాను'

'సరే...సంగతులేమిటి...ఇంటివద్ద అంతా బాగున్నారా'

'ఆ...భగవంతుని దయవల్ల'

'ఇలా ఏంపనిమీద వచ్చావు'

'పనేముంది! నిన్ను చూడాలనే బయలుదేరాను'

'ఏమిటి విశేషం'

ఏముంది నీరదా? ఈ శెలవలు పదిహేను రోజులు మనం ఎంత ఆనందంగా గడిపాం. రోజూ సాయంకాలం షికారు వెళ్ళేవాళ్ళం... క్రొత్త ఆటవచ్చినపుడల్లా సినీమాకు వెళ్ళేవాళ్ళం. ఇద్దరం కలసి మీా యింటిలో కాఫీ టిఫీనులు తీసుకొనేవాళ్ళం. అదేమిటి ఇదేమిటి? ఎంత ఆనందముగా ఉండేవాళ్ళం?

'కాదని ఎవరన్నారు శ్రీధరం...ఆ సైధవ ఊరులో నీవు తప్ప కానేపు మనసిచ్చి మాట్లాడటాని కెవరున్నారు'

ఆ మాటలతో అతని హృదయం-గచ్చుపాదమీాద దొర్లించినట్లయింది. అయినా ఆమె నతడు మనసారా ప్రేమించాడు. ప్రేమ జయించలేనిదేమీా లేదంటారు. కాబట్టి పూర్తిగా ప్రయత్నం చేస్తే ఆమె అతని ప్రణయ దాహం తీరుస్తుందనుకున్నాడు...అది ఆశే అనండి. దురాశే అనండి ప్రయత్నం మట్టికి ఇట్టిది.

'నీరదా! ఇక్కడ నీకు బాగాకులాసాగా ఉన్నదన్నమాట'

'కేవలం స్వర్గంలాగుంటుందోయ్! శ్రీధరం!'

'మీా యింట్లో ఉన్నపుడు'

'అబ్బే! ఇలా గెందు కుంటుంది? కొండకోనలనుంచి ప్రవహించు నదుల ప్రక్కల వనాలలో పసిరకమేసి – స్వతంత్రవాయువులు పీల్చు కుంటూ స్వేచ్ఛగా విహరించే లేళ్ళలాగ ఉంటుంది ఇక్కడి మా జీవితం. ఇంటివద్దో, రాజుగారి ఇంటిముందు స్తంభానికి కట్టివేసి-గడ్డిమేటు ముంచేసిన బానిస లేళ్ళ జీవితం లాగుంటుంది'

'ఇక్కడే బాగుంటుందంటావు'

'ఇంకా సంశయమూ! ఋతువుల్లో వసంత ఋతువులాగ జీవితంలో కళాశాల జీవితం, వసంతలక్ష్మి చిరునవ్వు వెన్నెలలు కాయించే మనురోద్యాన వనం'

వారలా మాట్లాడుతూ ఉంటే—'హోస్టలు' 'ప్యూన్' కాఫీ పలహారాలు తీసుకొచ్చి 'టేబిల్' మీద పెట్టాడు.

'నీరదా! ఏమిటీ హడావుడి'

'హడావుడి ఏముంది—తీసుకుందాంపట్టు'

'ఏమిటది?'

'ఒక కండిషన్'

'నా స్వల్పాహార విందుకూడా నీవు స్వీకరించాలి'

'అదెక్కడోయ్'

'మా హోటలులో'

'సత్రివ భోజనం-మఠంనిద్ర అని హోటలులో విందులేమిటి?

'ఏదో వస్తానంటేనే'

'అందు కభ్యంతర మేముందు? ఒకసారి కాదు. పదిసార్లొస్తా'

'తేంక్స్—అయితే లేడీ వార్డన్‌గారి 'పర్మిషన్' తీసుకోవద్దూ'

'అన్నీ ఆవిడ 'పర్మిషన్' దీసుకొనే చేస్తున్నావేమిటి? సాయంకాలం కాలేజీవదలగానే బయలుదేరి ఆరున్నర కాకముందు వచ్చేస్తే సరి. ఈలోపుగా ఎక్కడకు షికారు వెళ్ళినా పరవాలేదు'

'అయితే సాయంకాలం తప్పకుండా వస్తావుకదూ!'

'ఎందుకు రాను?'

వారిరువురి కన్నులు ఆనందంలో మెరిసిపోయాయి.

కాఫీ పలహారాలయ్యాయి

శ్రీధరం శెలవు తీసుకొని వెళ్ళిపోయాడు...

♦ ♦ ♦ ♦

'సారధీ! సారధీ'

'ఏం రామం?'

'సా..ర..ధీ!'

'ఏమిటార్రి ఆ ఖంగారు'

'ఇంకేముందిరా బాబు—కొంప మునిగిపోయింది'

'ఎవరిదిరా ?'

'నీదేరా.'

'ఏమన్నా మతిపోయిందేమిటి ? నాకు తెలియకుండా'

'ఆ...నీకు తెలియకుండానే జరగవలసిన పనులన్నీ జరుగుతున్నాయి.'

'ఏమిటా్రి అది !'

'లౌ—మేకింగ్ ?'

'ఎవరెవరికి ?'

'మీా నీరదకు...'

'ఆ...మా నీరదతోటా ? ఎవరది ?'

'ఎవడో శ్రీధరం అంట నిన్న హాస్టలుకూడా వచ్చాడంట ఆమె ఫలహారాలు అన్నీఇచ్చి జల్సాచేసిందట'

'ఛీ...ఛీ...అంతాగేస్ (Gass)'

'మన వెనకున్న వీపును చూడలేంగాని—కంటి యెదుట వస్తువులనుకూడా చూడలేమంటావా ?'

'నీవేమైనా చూశావా చెప్పు ?'

'స్పష్టంగా నోయ్ దేవుడా !'

'ఏం జరిగింది ?'

'ఏముంది ? వాడు సాయంకాలం కాలేజీకి వచ్చాడు. ఇద్దరూ కలసి జట్కాలో నెక్కి వెళ్ళిపోయారు'

'ఎక్కడకు ?'

'గ్రెండ్ హోటలుకు'

'నీకెలా తెలుసును'

'వాళ్ళను తీసుకువెళ్ళిన బండివాడ్నడిగితే చెప్పాడు'

'... ... ...'

'దిగులు బడి బిగుసుకు పోతే లాభం ఏముందిరా?'

'... ... ...'

'అయినా సారథీ! ముందునుంచీ చెప్పటంలేదూ! ఆడదాని హృదయం కనిపెట్టటం ఎవరి తరం? నీరద సామాన్యురాలా? పలకరించిన వాడితోటల్లా మాట్లాడుతుందాయె ఒకళ్ళా-ఇద్దరా? ఎంతమంది మోసపోయారో నీకేమైనా తెలుసా?

'రామం ఎన్నైనా చెప్పు...ఆమె హృదయం నాకు తెలుసు'

'నిన్నే ప్రేమించిందని ఏం?'

'అవును'

'అందుకనే లేచిపోయింది'

'ఆమె అతణ్ణెలా చూస్తుందో మనం ఏమిచెప్పగలం?'

'ఎలా చూస్తుందో హోటలుకు వెళితే తెలుస్తుంది. చక్కగా ఒక్క మంచం మీాదుంటారు'

'రామం! మతిపోయిందా ఏమిటి?'

'వెళితే ఎవరికి మతి పోతుందో తెలుస్తుంది?'

'సరే...పద...పద...'

వారిద్దరూ...బయలుదేరారు.

♦ ♦ ♦ ♦

'గ్రేండ్ హోటలులో—'

'నీరదా! నాకోర్కె నెరవేర్చవూ?'

'ఏమిటది?'

'నీకు తెలియదా?'

'తెలీదు'

'నీరదా! నిన్నెంత కాలం నుంచి ప్రేమిస్తున్నానో నీకు తెలుసునా?'

'... ... ...'

'నేనీ ఊరువచ్చింది నీకోరకే. నిన్నుచూడని క్షణం—నాకు అంపశయ్యమీాద పరున్నట్లుంటుంది...నీరదా!'

'శ్రీధరం! నీహృదయంనాకు అర్థమయింది. నీవు కామప్రేరేపితుడవౌతున్నావు...పాచిపట్టిన గచ్చునేలపై నిలబడి ఉన్నావు కాలు జారితే—నడుము విరిగిపోతుంది సుమా!'

'నాజీవితం నీపాదాలపైన ముక్కముక్కలైనా నాకుఇష్టమే'

'అయితే ఏమంటావు'

'నాకోరిక తీర్చమంటాను...నా తృష్ణయ దాహం చల్లార్చమంటాను...అంతవరకు నిన్ను విడువనంటాను'

'అయ్యో! పిచ్చివాడా! నన్ను బలవంతంగా పరాభవం చేద్దామను కున్నావా? ఎన్నటికీ చేయలేవు... స్త్రీ 'అబల' కదా అని నీకామపిశాచానికి బలి అవుతుందనుకున్నావా?'

అలా ఎన్నటికీ అనుకోక.

నీవు దుర్బలుండవు. నీదుర్బలత్వానికి నాజీవితం ఆహుతికాదు.

'నాప్రార్థన వినవా?'

అతడామెచేయి పట్టుకోపోతాడు. ఆమెచేయి విదిలించి...

'ఓరి దుర్మార్గుడా! ఎంతవరకు వచ్చావు? నావంటిది నీవంటి విద్యావిహీన పశువుతో స్నేహంచేయుటమే తప్పు. స్త్రీ పురుషుల ఇరువురి హృదయాలు పవిత్రములై—ఉన్నతములై—అనుభవ శోభితములై—విద్యాపూజితములై—ఆనంద దాయకములై నప్పుడే—వారికి ప్రేమ మాధుర్యం తెలుస్తుంది...అపుడు స్వాతంత్ర్యం హానికరంకాదు. కానీ నీవంటి విద్యావిహీన పశువుతో స్నేహం ఎంత హానికరం!'

'హానికరమా!'

'మాట్లాడకుండా!'

'ఎన్నైనా చెప్పు...నీవు...'

అతడామెను కౌగిలించుకోపోయాడు...

ఆమె ఒక్క లెంపకాయకొట్టి...జేరవేసిన తలుపు తోసివేసి—

యూ రాస్కెల్ గెటవే.

అంటూ గుమ్మం దాటబోయింది...

అంతలో సారథి—రామం—ఇద్దరూ ప్రత్యక్షమయ్యారు...

'హలో! సారథీ! రామం! వచ్చారా!'

'వచ్చాం నీరదా!'

'అలాగైతే ఇలా లోపలకురండి...ఈమంచంమీద కూర్చోండి' అంటూ వారితో లోపలకువెళ్ళి—ఆమె ఒక కుర్చీలో కూర్చుంది.

'శ్రీధరం! అలా వెఱ్ఱివాడ్లాగ చూస్తావేం? కూర్చో...'

ఇతడు సారథి—నాప్రియుడు ఇతడు రామం అతని ప్రాణస్నేహితుడు నేనూ ఈసారథీ పెండ్లి చేసుకోపోతున్నాము' అంటూ అతనికి పరిచయం నవ్వుతూ చేసింది...అతని జీవం క్రుంగిపోయినట్లయింది...

ఆమె అక్కడితో ఆగలేదు.

'సారథీ! వీరెవరో తెలుసా!'

'తెలీదు.'

'వీరే శ్రీ ధరంగారని—రసికులు...అయితే నేనొకవింత మృగాన్ని పట్టుకున్నాను. మన కాలేజీకి తీసుకువెళదామా?'

'తప్పకుండా...ఏదది?'

'ఇదిగో' అంటూ శ్రీధరాన్ని నవ్వుతూ చూపెట్టింది.

'ఆఁ ఆఁ నేను వింతమృగాన్నా!'

'కాదని ఎవరనగలరు...కాదంటే ఊరుకుంటావా?'

'అదేమిటి నీరదా! అలా అంటున్నావు.'

'సారథీ! స్త్రీ ఒక యంత్రమనీ—మగవారి కాముకతృష్ణ తీర్చటానికే పుట్టిందనీ ఇటువంటిదివారి అభిప్రాయం. నీకు కనబడే ఈపశువుది యీఊరే...నన్ను విందుకు రమ్మన్నాడు. ఇక్కడ బలవంతం చేయబోయాడు...ఇటువంటి మహానుభావుని ఏమంటారో చెప్పండి.'

అంటుంటే రామం అందుకున్నాడు.

నీరదా! అయిపోయిందేదో అయిపోయింది. అమానవుడు వంచిన తల ఎత్తటంలేదు—చచ్చినవాని ఇంకా ఏం చంపుతావు పోదాంపద.

అంటూ లేచాడు...వారిద్దరూ అతనివంకచూచి నవ్వుతూ రామం వెనక బయలుదేరారు...

అత డలాగే పిచ్చివానిలాగ చూస్తూ కుర్చిలో కూలబడి పోయాడు...

నీరద సంగతి కాలేజీ అంతా ప్రాకింది...రామం సారథులు ఎందుకు వచ్చారో నీరదకు చెప్పారు...ఆమె వారితోపాటు కానేపు నవ్వుకుంది.

ఇకనుంచి నీరదలా ప్రతివారు శక్తివంతులై ఉండాలని-ఆత్మాభిమానం లేని పశువులతో మాట్లాడకూడదనీ—స్త్రీలంతా నిశ్చయించుకున్నారు.

అంతా అలా చేయగలిగితే కావలసిందేముంది...?

♦ ♦ ♦ ♦

కాలేజీ జీవితంకంటే ఆనంద ప్రదమైన జీవితం ఉండదు.

ఆనంద మెరపుల మెరిసిపోతుంది...

కాలం గడచిపోతూంది వేగంగా...

వారి పరీక్ష లయిపోయాయి...

'నీరదా! ఇంకమనం విడిపోయే రోజు వచ్చింది'

'ఎంతకాలం...నేను ఇంటికివెళ్ళి మన...'

'పెండ్లివిషయాలు ఏర్పాటు చేస్తావా?'

'తప్పక'

'తేంక్సు'

'నో మెన్షన్'

'నీరదా! అనాటితోనైనా వెధవ పుకార్లు తగ్గిపోతాయి'

'పుకార్లా వాళ్ళబొంద...'

' బలేదానవులే మొత్తానికి...'

' నీవో...'

ఇద్దరూ నవ్వుకున్నారు... చేయి చేయీ పట్టుకొని షికారు వెళ్ళిపోయారు. ఆనందంలో మునిగిపోయారు...

అలా ఎంతకాలం ?

మీరే చూడండి...

♦ ♦ ♦ ♦ ♦

6

అది సెంట్రల్ స్టేషన్.

ప్లేటుఫారం అంతా ప్రయాణీకులతో నిండిపోయింది.

' అండమాన్ దీవులలో శత్రువులు దిగారు

బాంబులు పడుతున్నాయి

బాంబులు పడుతున్నాయి

ఫాసిస్టు పిశాచం నోరు తెరచుకొని మీదపడిపోతూంది

బలికావలసిందేనా మనం

పదండి పదండి పారిపోదాం పదండి '

అంటూ మద్రాసులో కాందిశీకులంతా 'ప్లాటఫారం' నిండిపోయారు. దూప్లికేటు ట్రయినులు వేయబడ్డాయి, కాని ప్రజల ఒత్తిడి చెప్పడానికి వీలులేదు. అదేసమయంలో ఉదయం 8గంటల మెయిలులో దింపబడిన ఒక ఖయిదీ ఆవింతను చూచి ఆశ్చర్యపోతున్నాడు.

ఆ ఖయిదీకి అన్యాయంగా ఉరిశిక్ష వేయబడింది. చంపినవాడు బాగానే ఉన్నాడు. అతని ప్రక్కన దెబ్బలాటలో ఖయిదీ చేయబడిన మావాడు నిలబడినందుకు అన్యాయంగా కేసు అతనిపై మోపబడింది. ప్రభుత్వం వారితనికి ఉరిశిక్ష విధించారు.

అతనితల అతని మొండెంనుంచి ఒకరోజులో వేరయిపోతుంది. అతనిమీద నేరారోపణనుచేసి ప్రాణాలు తీయబోతున్నారు. కాని ఆ మైదానులో బాంబులుపడితే కూలీ నాలీ చేసుకోలేని కంటివారి గతేమిటి? గుడ్డివాని గతేమిటి?...కొంపాగట్రాలేని కూలీలగతేమిటి? వారెక్కడ తలదాచుకుంటారు...ఫిరంగుల మంటలొచ్చి మన యింటి గుమ్మం కొడుతున్నాయి—తలుపులు తీయమని. ఎంతకాలం తలుపు మూసుకొని గర్భగుడిలో రాతివిగ్రహాల్లాగ ఉండగలం?

గొప్పవారికి మృత్యుభయం

వారు పారిపోగలుగుతున్నారు

పాపం! పేదలకు మృత్యుభయం లేదుకాబోలు.

స్వదేశాన్ని రక్షించటానికి వారే మరణించాలికాబోలు. ఆ ప్రజలను చూస్తూవుంటే మనఖయిదీ సూర్యానికి నవ్వువచ్చింది.

సూర్యం నీరదతో 'ఇంటర్' వరకూ చదివాడు.

అతడు కళాశాలలోఉన్నా రోజులలో నీరదంటే సూర్యానికి పంచప్రాణాలు. సూర్యం అంటే నీరదకు పంచప్రాణాలు...

ఇరువురూ ఒకర్నివిడిచి మరొక రుండేవారుకారు.

కాని పాపం సూర్యం బీదవాడవటంచేత చదువు మానేశాడు పొట్టచేత్తో పట్టుకొని పనిపాటలకొరకు ప్రాకులాడు తున్నాడు.

రెండు సంవత్సరాలు గడిచాయి.

నీరద అతడ్ని పూర్తిగా మరచిపోయిందనే. చెప్పవచ్చు.

ఇప్పుడు నీరద సారధినితప్ప మరొకర్ని ప్రేమించలేదు.

కాని—

మన సూర్యంమాత్రం నీరదను మరచిపోలేదు. సృష్టినంతా మరచిపో గలిగాడుగాని నీరదను మరచిపోలేక పోయాడు.

అతడు ఉరికంబానికి నాయకుడయ్యాడు.

అతని మరణానికి అతడు విచారించటంలేదు.

కాని నీరద నొక్కసారిచూచి—బిగియార కౌగలించుకొని—శాంతితో జీవయాత్ర ముగించాలనుకున్నాడు.

అయితే ఆకోరిక ఎలానెరవేరుతుంది ?

నీరదెలా కనబడుతుంది ?

కనబడితేమాత్రం అతనికోరిక తీరుస్తుందా ?

ఆలోచనలపైన ఆలోచనలు...

అతని కన్నులు ఆలోచనల్లో చెమ్మగిల్లి పోతున్నాయి.

కనులనిండిన నీరు తళతళా మెరుస్తుంది—

ఆకాంతిలో ఆతోత్రివనంపోవు నీరద తళుక్కుమని మెరిసింది.

సూర్యం కన్నులెత్తి చూచాడు.

కలలు కార్యాలలో మారినట్లయింది.

కన్నులు రెండుచేతులతో తుడుచుకొని చూచాడు.

ఆమె ఎవరు ?

మన నీరదే.

అతడామెను పిలవకుండా ఆగలేకపోయాడు.

'నీరదా !'

అని ప్లేటఫారం దద్దరిల్లేటట్లు పిలిచాడు.

నీరద ఆశ్చర్యంతో ఆగింది.

'నీరదా ! ఇక్కడ...ఇక్కడ...'

ఆతడానందంతో ఆమెను పిలిచాడు. పోలీసులు ఆశ్చర్య పోయారు.

'ఏయ్ ! సూర్యం. నీకేమైనా మతిపోయిందా ?'

'లేదండీ. లేదు...ఆమె నా ప్రియురాలు. ఒక్కనిమషం మాట్లాడనీయండి. అంతేచాలు. అదే నాకోరిక'

అంటూ అతిజాలిగా ప్రార్థించాడు. వారోవ్వుతున్నారు.

'నీరదా! నీరదా! ఒక్కనిమషం మాట్లాడవ్వూ.'

'ఎందుకు?'

అతనివంక తీక్షణంగా చూస్తూవేసిన ప్రశ్న అది...అతడు ఆశ్చర్యపోయాడు.

'నీరదా! నన్ను మరచిపోయావా?'

'నీవెవరవు? అసలు నిన్నెప్పుడూ నాజీవితంలో చూడందే.'

'నన్ను చూడలేదూ...నేను సూర్యాన్ని కాదూ.'

'సూర్యమా! ఆపేరే నేను వినలేదే!'

'వినలేదూ?'

'వినలేదు.'

ఆమె ఆశ్చర్యపోతూ ఉంది.

అతనికోపం అతడ్ని వెర్రివాడ్ని చేసింది.

'నీరదా! నాపేరే వినలేదా? నన్ను చూడలేదా?'

'నీవెవరవు? నీకేమైనా మతిపోయిందా? నాకు నీకూ సంబంధం ఏముందని ఇలా పిలుస్తున్నావు? జాగ్రత్త...నిన్ను నేను చూడలేదు. నీపేరు వినలేదు...ఇంక అధికంగా మాట్లాడక...జాగ్రత్త.'

ఆమె కోపంతో మాట్లాడింది.

అతడు సింహగర్జనచేస్తూ ఆమెకు అడ్డంగా నిలబడ్డాడు.

'ఏం? దుర్మార్గుడా! ఇలా మీాద మీాదకు వస్తున్నావు?'

'దుర్మార్గుడనా? తుచ్ఛురాలా? విశ్వాస ఘాతకులారా? నన్ను ప్రేమించి నాతో తిరిగి—నన్నే ఎరుగనంటున్నావా పశువా! నీవంటి ద్రోహు లీప్రపంచంలో ఉండకూడదు.'

'ఆ...ఆ...'

ఇనుప సంకెళ్ళతో బిగించిన చేతులెత్తి ఆమెగొంతుకు గట్టిగా నులిపివేస్తున్నాడు...పోలీసువారు లాగినా రాలేదు. కొట్టినా విడువ

లేదు...జనం అంతా మూగిపోయారు. ఎక్కడనుంచి వచ్చిందో అతని బలం. ఆమె గొంతుకు వదలలేదు...

నలుగురూ పట్టుకొని దున్నపోతును లాగినట్లు లాగారు...

తలమీద చచ్చేటట్లు వానిని కొట్టారు.

లాభం ఏముంది?

ఆమె నేలపై తెగిపోయిన తీగలాగ పడిపోయింది.

ఆమెకంతా సైత్యోపచారాలు చేస్తున్నారు.

ప్రయోజనం ఏముంది?

ఆమె కళ్ళు పైకివచ్చేశాయి.

ప్రాణాలు పాపం కళ్ళల్లోనుంచే పోయినట్లున్నాయి.

ఆమె నెరిగిన కొంత మంది వారి చుట్టూచేరారు...

'నీరద! నీరద!'

'మన 'కాలేజీగరల్' నీరద! నీరద!'

'చూడరా ఏమన్నా బ్రతకటానికి వీలుంటుందేమో!'

ఆమె మిత్రులంతా ప్రయత్నంచేశారు.

లాభం ఏముంది?

నీరద ప్రాణాలు పంచభూతాలలో కలసి పోయాయి.

'ఈమెను చంపిన దుర్మార్గుడెవరు?'

అంటూ ఒక మిత్రుడు ప్రశ్నించాడు...

'నే—నే'

అంటూ సూర్యం మహావీరుడ్లాగ జవాబు చెప్పాడు.

'ఎవరు?'

'నేనేరా అప్పారావు.'

మిత్రుడు ఆశ్చర్యపోయాడు...ఖయిదీ ముఖంలో ముఖంపెట్టి చూచాడు ఆనమాలుకట్టాడు.

'సూర్యం...'

'ఆ...అవును నేనే'

'ఏరా! ఇలా ఖయిదీగా'

'అవును. ఖయిదీగా పట్టుబడ్డాను. ఈ ప్రభుత్వంవారు లేనిపోని హత్య నామీద నేరారోపణజేసి, హంతకుగా పట్టుకున్నారు. దానికి నేనే చాలావిచారించాను...కాని ఇప్పుడు నా చావుకు చాలా ఆనందంగానే ఉంది...నేను నిజంగా హంతకుడ నిప్పుడయ్యాను...'

అంటూ ఉంటే...'ఎక్కువగా వాగకోయ్' అంటూ పోలీసు వారతనిని లాటీతో కొట్టారు...అతడు ఈషత్తుచలించలేదు.

'కొట్టండి బాబూ! ఇంకా గట్టిగా కొట్టండి తల కాయ పగల గొట్టండి...ఈ ప్లాట్ ఫారంమీదే నాప్రాణాలు తీసివేయండి నా నీరదతోపాటు నాప్రాణాలుకూడా ఇక్కడే విడిచేస్తాను...ఇద్దరం'

వాళ్ళంతా ఆశ్చర్యపోతున్నారు.

అప్పారావు మతిపోయింది...అతడు నెమ్మదిగా—

'సూర్యం! ఈమె నెందుకు చంపావు?'

'నన్నెరుగనంది నాపేరే వినలేదంట.'

'వినకపోవటం ఏమిటి? మనమంతా ఒక కాలేజీలోనేగా చదివినాం?'

'శభాష్! అప్పారావు! శభాష్!...నీవన్నానిజం చెప్పగలిగావు' నన్నెరుగనే ఎరుగనంది... ఆ ద్రోహి ముఖం చూడలేపోయాను. బలవంతంగా చంపేసాను.'

'సూర్యం! తెలీదంటే అబ్బా! చంపేయాలా!'

'అవును చంప నవసరంలేదు. నేను దుర్మార్గుడను నాప్రేమకు ఆమె ఎన్నడూ అంగీకరించలేదు. అది ఆమె తప్పుకాదు...నాపాపం పండిపోయింది నా నీరదను చంపుకున్నాను...పాపిని...ద్రోహిని...

నీ...ర...దా! అంటూ అమాంతంగా ఆమె శవంమీదపడి గొల్లు మని ఏడ్వటం ప్రారంభించాడు.

అతని విచిత్ర ప్రవృత్తికి ఆ చుట్టూమూగినవానంతా ఆశ్చర్య పోయారు.

వారిని పోలీసువారు తరిమివేశారు.

వెంటనే ఆశవాన్ని పోలీసువారు ఆసుపత్రికి పంపించారు

ఖయిదీని తీసుకువెళ్ళిపోతున్నారు.

అప్పారావు ప్రయాణం మానివేసి ఖయిదీవెనకే వెళ్లేడు.

అక్కడివారంతా—

'ఆ హంతకుడు ఆ అమ్మాయిని ప్రేమించాడంట ఏమిటో ద్రోహం అంట. ఇంతకూ వెధవ ప్రేమలింతేలెద్దూ. ప్రాణాలుకూడా పోతాయి' అంటూ ఎవరిత్రోవను వారు చక్కాపోయారు.

'కాలేజీ గరల్ నీరదను చంపేశారు—చంపేశారు అని మద రాసు మహాపట్టణం అంతా మారుమోగిపోయింది.

ఆమె ఫోటో అప్పారావు సహాయంవల్ల సంపాదించి ప్రతిపేపరు లోనూ వేసేశారు.

'కాలేజీగరల్ నీరద ఆమె నెవడో సూర్యంఅనే హంతకుడు పబ్లిక్ ప్లేటఫారంమీద హత్యగావించాడు అని ఆమె ఫోటోక్రింద వేశారు.

ఎన్ని జరిగితేనేమంది?

నీరద చనిపోయింది—

నీరద చనిపోయిందా?

♦ ♦ ♦ ♦

7

ఉదయం ఏడూతుకు మేలువస్తుంది.

పేపరు వస్తుంది...పేపరువాడు ఇంటికే అందిస్తాడు.

మన సారధికికూడ అందించాడు.

సారధి పేరుమోసిన ప్లీడరు నరసింహారావుగారి కుమారుడు కాలేజీ స్టూడెంటు మీకు తెలుసునుగా.

ఆరోజు యుద్ధం సంగతులు తెలుసుకుందామని ఆతృతతో పేపరుచూచాడు. నీరద ఫోటో కనబడింది.

'ఏమిటాని! మా నీరద ఫోటోపడింది ఏ కెన్నీసులోనైనా గెలిచిందా. లేకపోతే ఎక్కడైనా లెక్చర్లు దబాయించిందా!'

అంటూ ఆనందంతో ఫోటో క్రిందచదివాడు.

ఏముంది?

ఆమె చావు...

'ఆఁ!'

అని ఒక్క కేకవేసి విరుచుకొని ఆకుర్చీమీదనుంచి పడిపోయాడు. ఇంట్లోవాళ్ళంతావచ్చి ఆశ్చర్యపోతూ...అతనిని లేవతీసి మంచం మీద పండుకోబెట్టి—డాక్టరుకోసం కబురుచేశారు...

డాక్టరు వచ్చాడు. పరీక్షచేశాడు.

ఏమీ భయం లేదనిచెప్పి వెళ్ళిపోయాడు.

అతనికి మధ్యాహ్నం పదిగంటలకు స్పృహావచ్చింది...

'నీరదా! నీరదా!'

అంటూ కదిలాడు...వారాశ్చర్యపోయారు.

'నీరదా! చచ్చిపోయావా!'

అంటూ ఉంటే అతను పెళ్ళిచేసుకుంటానని చెప్పిన నీరద చని పోయిందనుకొని వారూగొల్లుమన్నారు.

ఆరోజు రాత్రి-

అతనుగుండెబరువుతో మెడ్రాసు వెళ్ళి...అక్కడ ప్లాట్‌ఫారం మీద జరిగిన సంగతులన్నీ ప్రత్యక్షంగా తెలుసుకొని ఏలూరువచ్చే శాడు...

'ఇంక నే నీప్రపంచంలో బ్రతకరాదు...మా నీరదతో స్వర్గ సుఖమైనా అనుభవించాలి. నీరద లేని ఈలోకం నాకు నరకం...నీర దతో నరకంలోనైనా ఉండగలనుగాని—నీరదలేని ఈలోకంలో ఉండ కూడదు...'

అనుకున్నాడు...ఒక నిశ్చయానికి వచ్చేశాడు.

అర్ధ రాత్రి...

వచ్చాడు...దగ్గరలోనున్న చెరువద్దకు వెళ్ళాడు.

మోకాలులోతు మునిగాడు.

అంతలో ఎవరో వీపు చరిచినట్లయింది...

ఎవరది?

నీరద...

'నీరదా! నీరదా! ఏం...ఇలా వచ్చావు...'

'సారధీ! చనిపోవటం చాలా తేలిక...బలవన్మరణం దుర్బల లక్షణం...లే...బ్రతికి కష్టాలు భరించు...అదే పురుషలక్షణం... అదే మానవుని ఉత్తేజం...నేను చనిపోయాను. విచారించక. నాపేరన 'సమాధి' కట్టించు...రోజూ అక్కడకురా...ఇద్దరం కలుసు కుందాం...కన్నీరు కార్చుకుందాం...కన్నీటిలో కరగిపోదాం...కలిసి పోదాం...'

'నీరదా...నీరదా!'

'అలాచేయి......లే......నన్ను ప్రేమిస్తే బ్రతుకు. బాధలు భరించు...బాధలోనే మనకు సుఖం; ఆనందం; ప్రణయం...ఇరువురిని యశోకాయులను చేయి...తరువాత నీపాత్రనుముగించు.'

'నీరదా...నీరదా!'

ఆమె మాయమైపోయింది.

అతడు రాయితగిలి పడిపోయాడు

లేచి చూచేసరికి ఎవ్వరూ లేరు

ఏమిటా భ్రాంతి!

'నీరద చనిపోయిందే'

ఆమె ఆత్మ ఇలాబోధించింది. అలాగే చేస్తాను. నీరదా! చచ్చి సాధిస్తున్నావు.

అంటూ అతడు గృహోన్ముఖుడయ్యాడు.

ఆమె కోరినట్లే నీరదపేరన రిక్రియేషన్ క్లబ్బులు ఏర్పరిచాడు. 'నీరద' అనే పేపరు స్థాపించాడు. 'నీరదవిహార్' అనే సత్రం కట్టిస్తున్నాడు—ఎన్నో చేస్తున్నాడు.

ఆమె సమాధి తన ఊరిలోనే చక్కగా కట్టించాడు.

ప్రతిసాయంకాలం వచ్చిపూజ చేస్తూఉన్నాడు.

అహా! అతనిదెంత నిర్మలప్రేమ. మరల పరస్త్రీని కన్నెత్తిచూడ లేదు. అలా బ్రహ్మచారిగా నీరదనే తలచుకుంటూ తన జీవయాత్ర ముగించు కుందామనుకున్నాడు. అటువంటి ప్రేమజీవు లెంతమంది ఉంటారు. మీరే ఆలోచించండి!

♦ ♦ ♦ ♦

అది నిశాప్రశాంత సమయం, శరత్పూర్ణిమ.

పండు వెన్నెలలో అతి ప్రశాంతమైన 'సమాధి' సమాధిమీద 'నా ప్రణయిని నీరద' అని చెక్కబడివుంది. నీరదసమాధి యెదుట కూర్చుని కన్నీరు విడుస్తూఉంది.

ఏమిటీ చిత్రం! సమాధిలో నీరద—సమాధియెదుట నీరద.

అనాటి పున్నమి వెన్నెల తన వేయివేల కిరణాలచేత సారథి హృదయం కలచివేసింది.

ఒక్కక్షణం ఇంటివద్ద ఉండలేకపోయాడు. మేడమీదనుంచి చూచాడు. తోటలో చెరువుప్రక్కన ఆమె సమాధిఉంది.

'సమాధిలో గాలిలేక బాధపడే నీరదకు—ఆచెరువు చల్లని గాలులతో సేదతీరుస్తుంది. కొబ్బరిచెట్లు తమ రెక్కలతో విసురుతూ ఉంటాయి. ఆమెకన్నులా వెన్నెలలో ఎంత మిలమిలా నీలాలలాగ మెరిసిపోతూ ఉంటాయోకదా!' అనుకుంటూ నిదరపట్టక సారథి తన ప్రియురాలు నీరదను చూడటానికి బయలుదేరాడు.

మేడ దిగాడు. మేడకూ తోటకూమధ్య రోడ్డుంది. ఆ రోడ్డు దాటా తోటలో. ప్రవేశించాడు. సంపెంగ పూల వాసన అతని శరీరాన్నంతా చక్కలిగింత పెట్టినట్లయింది.

అతడు రెండుపూవులుకోసి నీరద తలలో పెడదామనుకున్నాడు కాలు కదిపాడు. సంపెంగచెట్టువంక చూచాడు.

అతనిగుండె లాగిపోయాయి.

ఏముంది!

ఆ చెట్టుపైన రెండు తెల్లత్రాచులు పెనవైచుకొని ఆనందంతో ప్రపంచాన్ని మరచే ఆడుకుంటున్నాయి. వాటి కదలికలచే వింతవింత సువాసనలు వస్తూఉన్నాయి.

ఆత్రాచు పాములను జూచి మొదట భయంవేసినా, తరువాత వాటి నిర్మలానందాన్ని చూస్తే భయంపోయింది పైపెచ్చు ఆనందం కూడా కలిగింది...

'ఆహా! ఆత్రాచులెంత పెనగొని ఆనందాన్ని అనుభవిస్తూ ఉన్నాయి...మా నీరద బ్రతికిఉంటే మేంకూడా ఈవెన్నెలలో...

రెండూ పూరేకు రెమ్మల్లాగ కలిసిపోయి ఉండేవాళ్ళం కదా! ఇంతకూ దురదృష్టవంతుని నొసట వ్రాయబడిన మసి—వెన్నెలలో కూడా నల్ల గానే మెరుస్తుందిగాని, తెల్లబడుతుందా!

అనుకుంటూ నిశ్వాసలు విడుస్తూ పూలతోటలోకి వెళ్ళాడు...

వికసించిన మాలతీపూల అంచులమీద మంచుబిందువులు ముత్యాలలా మెరిసిపోతూ ఉన్నాయి. ఆపూలను కోశాడు. దోసిట పట్టాడు.

'ఈ దోసిటపట్టిన పూలతో నా నీరదకు పూజచేస్తాను... 'ప్రేమపూజే' కదా ప్రణయార్తులకు మిగిలింది...'

అతడానంద ముద్రితాత్ముడై బయలుదేరాడు.

ఇపుడాతని హృదయోద్యాన వనంలో—వలపు టుయ్యాలల నూగేది ఒక్క నీరదే...మరెవ్వరికీ అతని హృదయంలో స్థానమేలేదు.

ఆలోచనల పైన ఆలోచనలు...

సమాధి సమీపించాడు...

అతని రక్తనాళాలన్నీ పగ్గాల్లాగ ఒక్కసారి వెనక్కి లాగి వేశాయి...అతడలా కొయ్యబారిపోయాడు.

అతని కాలిచప్పుడుల కామె లేచి నిలబడింది.

ఇద్దరూ ఒకరిని ఒకరు దూరాన్నుంచే చూచుకొన్నారు.

వారికన్నులను వారు నమ్మలేక పోయారు.

అతడు చూచుచున్న దెవరిని?

నీరదనా?

ఆమె చూచుచున్న దెవరిని?

సారథినా?

నీరద రూపాన్ని వచ్చిన దయ్యమా?

అతని గుండెలు శరవేగంగా కొట్టుకుపోయాయి.

'ఎవరది?'

అని దూరాన్నుంచే ప్రశ్నించాడు. వణికేగొంతుకుతో.

'... ... ...'

ఆమె తలవంచుకొని నిలబడింది.

భయంచే అతని శరీరం అంతా గజగజా వణికిపోతూ ఉంది.

'ఎవ...ర...ది?'

అని మళ్ళీ కంపిత స్వరంతో ప్రశ్నించాడు.

'సా—ర—ధీ?'

'నీ—ర—దా?'

'అవును.'

'నీరదా? నీవేనా?'

'అవును...'

'నీవు చనిపోయావు కదూ...'

'... ... ...'

అతడామెను పిశాచంగా ఎంచి, పారిపోవటానికి సిద్ధమయ్యాడు. అడుగుతీశాడు...అడుగు వేశాడు...

'సారధీ!'

అతడాగిపోయాడు...

'సారధీ!'

ఆమె అతని దగ్గరకు వచ్చింది. ప్రక్కనే నిలబడింది...అంతే కాదు. చేయిపట్టుకుంది...అతనిచేయి గజగజలాడి పోతూఉంది.

'సారధీ! ఇలా గజ గజలాడుతున్నావే'

'నీరదా! నీవు చనిపోయావా? లేదా? చనిపోయి మళ్ళీ ఎలా వచ్చావు?

'భగవంతుని దయవల్ల'

అంటూ పక్కుమని నవ్వింది. దానితో అతనికి గుండెలు చీలి పోయినట్లయ్యాయి.

'నీరదా...అబ్బా! ఏమిటీవింత'

'సారథీ! నేను దయ్యాన్ననా నీయభిప్రాయం'

'అవును'

'అయితేనేం...నేను దయ్యాన్నైతేనేం? భూతాన్నైతేనేం? నీ ప్రియురాలనేకదా! నీనీరదనేకదా?...అయినపుడు నీకింకా ఆలోచన లెందుకు సారథీ! రా...అలా జడుస్తావేం?'

నీరదా! నిజంగా నీతో మాట్లాడుతున్నానా!'

'అనుమానం ఏముంది?'

'నీముందే నిలబడ్డానా?'

'కనుబడుతున్నానుకదూ?'

'ఇదంతా కలా? భ్రమా!'

'కల అయితే మాత్రం నష్టమేముంది సారథీ? మధురస్వప్నాలు ఆనందదాయకములుకావా! అసలీ జీవితమేకలకాదా? ఆకలలో ఇది ఒక మధుర ఘట్టమనుకో'

'మంచిది...నీరదా...ఈమాయజగత్తులో నేనొకపరమాణు వుని స్పష్టతత్వాన్ని గ్రహించలేని సామాన్యుడను...నీరదా ఇది కల కయినా ఆనందమే...భ్రమఅయినా ఆనందమే...లేక సత్యమే అయితే...అబ్బా! అదెలా సంభవిస్తుంది...నీవుచనిపోగా చూచినవారు నిన్ను దహనం చేసినవారు నాకు ప్రత్యక్షంగాచెప్పారు... అంటుంటే అతని కన్నులనీరు జలజలరాలాయి...

'అలాగా!'

' కాదా...అలా సత్యమే అయితే–నీవు నా నీరదవే అయితే ఈ ఆనందాన్ని నాలేత హృదయం భరించగలవా? ఆనందం భరించలేక గుండెలు బద్దలై పోవో... '

' సారథీ...నేనే నీనీరదను. నేను చనిపోలేను. '

' సత్యమా? '

' ముమ్మాటికి నేను దయ్యాన్ని కాదు...'

' నీవు నా ప్రణయిని నీరదవేనా? '

' అవును...' కాలేజీ గరల్ ' నీరదను నేనే... '

' నీ...ర...దా! '

' సా...ర...థీ! '

అతడామెను బిగియార కౌగలించుకోకుండా ఉండలేకపోయాడు. అయిదు నిమిషాలు ఇరువురూ అలా ఒకరి హృదయానికి ఒకరు హత్తుకుపోయారు...

' నీరదా! అయితే వారు చెప్పిందంతా అబద్ధమా? '

' కాదు...నిజమే. '

' అయితే మరి ఆ అభాగిని ఎవరు! '

' ... ... '

ఆమె కనుల నీరు కారిపోతూఉంది.

' చెప్పు...నీరదా! చెప్పు. '

' ఆమె నా తోబుట్టువు. '

' ఆ... '

' సారథీ! మేమిద్దరం కవలపిల్లలం. మేమిద్దరం ఇంట్లో తిరుగుతూ ఉంటే మా అమ్మే మమ్ములను పొరబడేది. ఒకరూపుతో ఉండే వాళ్ళం ఒకరికి సుస్తీచేస్తే మరొకరికి చేసేది...కాని ఒకరికి మరణం వస్తే మరొకరికి రాలేదు. '

'ఏమిటీ ఆశ్చర్యం!'

'నన్ను 'పెద్దనీరద' అని—మా చెల్లిని 'చిన్ననీరద' అని పిలుస్త ఉంటారు...ఇంటిదగ్గర మా 'ప్రయివేటు మాష్టర్ చంద్రశేఖరరా గారు' మమ్మలి నిద్దర్లో ఎన్నోసార్లు పొరబడ్డారు. అచ్చు ఒక పేరూవు ఒక పేనడక—ఒక పేమాట—ఒక పేతీరు'.

'అలాగా.'

'అందుకనే మన సూర్యం నేనేమోనని ఆమెను అన్యాయం? చంపివేశాడు.'

'అందుచేతే చచ్చాడు.'

'మనకు లాభం ఏముంది? పోయిన మా చెల్లెలు మరల వస్తుందా

'రాదు...రాదు...ఎంతపని జరిగింది?'

'ఈ నీవు నా ఫోటో చూచి ఎంత విచారించావో నాకి తెలుసును'

'అయితే ఇప్పుడు వచ్చావే'

'అసలు నిన్ను చూడాలని వచ్చాను. నీవు ఎక్కడకో వెళ్ళావు ఈ సమాధి సంగతి తెలుసుకొని ఇక్కడకు వచ్చాను...సమాధిక చూస్తూ కన్నీరుకారుస్తూ ఇలాగేఉండి పోయాను'

'నిజానికి షేక్ స్పియర్ మీవంటివారిని చూచే కవలపిల్లల చరిత్ర (Twelfth Night) వ్రాశాడనుకుంటా?'

'ఏదైతే ఏముంది...మా నీరదచనిపోయింది.'

'నీరదా! గడిచిన దానికేం చేస్తాం. ఆమె ఆత్మకుశాంతి కలిగే టట్లు ఇద్దరం ప్రార్థిద్దాం...'

'అలాగే.'

ఇద్దరూ సమాధి ఎదుట కూర్చుని ఆవెన్నెలలో—

స్టూడెంట్.

'నీరద' ను ప్రార్థిస్తూ ఉన్నారు.'

'అమ్మయ్యా!'

కథ చెప్పానుకదా...సమాధితో ప్రారంభించిన కథ స[illegible] తోనే అంతమయింది.

♦ ♦ ♦ ♦

రెండు రోజులయ్యాయి.

'కాలేజీగరల్ నీరద.'

అనే నవల్ల పేపరులో ప్రచురించాను.

ఈ కథంతా నీరద నాకు చెప్పింది...మేమంతా [illegible] మేట్సుంలేండి...ఆ కథంతా విని మీకు చెప్పాను...మీరు ఓ[illegible] విన్నారు...

ఆ సారధీ నీరదలకు రెండు అక్షింతలుజల్లి

'చిరాయుర్భవ'

అని దీవించి మరీవెళ్ళండీ?

శలవు.

మీ చంద్రం.

హెచ్చరిక :

సుప్రసిద్ధ నటీనటులగు సి. యస్. ఆర్, గండికోట, రేలంగి, బాబ్జీ, సుభద్ర, గోవిందమ్మ, మొదలగు స్క్రీను తారా గణంతో నటింపబడి సినీక్రిటిక్ల ఆదరణతో పాటు వివిధ పత్రికా ప్రశంశలను కూడ వరసగా అందుకొన్న ఆధునిక సమస్యలను పంస్కరించే సాంఘిక స్టేజినాటకం..

రేవతి

అచ్చులోవుంది గాన నేడే కాపీలకోసం త్వరపడండి.

మీ కేపుస్తకములు కావలసినను—

చంద్రయ్య అండు కో.,

బుక్ సెల్లర్స్ : రాజమండ్రి.

జోత్స్న ప్రెస్, రాజమండ్రి. 1944.